

నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
27 జనవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# మంత్రులకు మద్దతు లభించేనా..?!



నా ప్రమేయం లేకుండా కొండపి, ఎస్ఎన్‌పాడు ప్రకటించారు. ఇటీవల ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలు వైకాపా అధిష్టానం బరిలోకి దించిన మంత్రులకు మద్దతు ప్రజల నుంచి లేదనేది స్పష్టం చేస్తుంది. కొండపి, సంతనూతలపాడు ఇన్‌చార్జ్‌లుగా మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జునను నియమించినా సొంత పార్టీ వర్గీయులు వారి నాయత్వాన్ని ఆమోదించని పరిస్థితి నెలకొంది. దీంతో రెండు నియోజకవర్గాల్లో విపక్షంపై పోరాటం కంటే స్వపక్ష నాయకుల మద్దతు కూడకట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

జిల్లాలోని ఎస్సీ రిజర్వుడు స్థానాలైన కొండపి, సంతనూతల పాడులో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పాగా వేసేందుకు వైకాపా అధిష్టానం ఇన్‌ఛార్జిల మార్పు అనే కొత్త ఫార్ములాతో ఎన్నికలకు సిద్ధమయ్యింది. ఈ క్రమంలో సంతనూతలపాడు సిట్టింగ్ ఎమ్మెల్యే సుధాకర్‌బాబుకు టిక్కెట్ నిరాకరించి మంత్రి నాగార్జునను అక్కడ ఇన్‌ఛార్జిగా నియమించింది. అదే విధంగా మంత్రి ఆదిమూలపు సురేష్‌ను సైతం స్థానచలనం చేసి కొండపి ఇన్‌చార్జ్‌గా నియమించి ఆరు వారాలు దాటుతున్నా సొంత పార్టీలోని వర్గీయులను తమ నియంత్రణలోకి తెచ్చుకోవడం వారికి తలకు మించిన భారంగా మారింది. రెండు నియోజకవర్గాల్లో తొలినుంచి ప్రజలతో మమేకమైన





నాయకులను పక్కన పెట్టి కొత్త ఫార్ములాతో ప్రయోగాలను ప్రారంభించిన వైకాపా అధిష్టానానికి రెండు నియోజకవర్గాల్లో క్యాడర్ షాక్ ఇస్తూనే ఉంది. కొండపిలో తెలుగుదేశం పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామికి హ్యాట్రిక్ దగ్గకూడదనే భావనతో వైకాపా అధిష్టానం మంత్రి సురేష్‌ను అక్కడ ఇన్‌ఛార్జిగా నియమించిన విషయం తెలిసిందే. అయితే గత దశాబ్దకాలంగా కొండపి వైకాపాలో స్వీయనేతల కంటే ఇతర ప్రాంతాల అగ్రనేతల కనుసన్నల్లో నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు పని చేయాల్సి రావడం, అగ్రనేతలకు నచ్చకపోతే ఇన్‌చార్జ్‌లను మార్చడం జరుగుతూ వస్తుంది. ఇలా కొత్త ముఖాలు మారుతుండటంతో వైకాపా క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉంది. ప్రస్తుతం అదే విధంగా పాత నాయకత్వాలను కాదని ఎవరితో సంప్రదింపులు చేయకుండా ఏకపక్షంగా మంత్రి సురేష్‌ను ఇన్‌చార్జ్‌గా నియమించడం

మిగతా 3లో

**కొండపి, ఎస్.ఎన్.పాడులో మంత్రులకు వ్యతిరేక పవనాలు**

**మంత్రుల నాయకత్వాన్ని విభేదిస్తున్న సొంత పార్టీ వర్గీయులు**

**మంత్రుల కార్యక్రమాలకు క్యాడర్ డుమ్మా**

**కొండపిలో తరచూ నాయకత్వాల మార్పుతో మంత్రి సురేష్‌పై ప్రజలకు నమ్మకం కుదరని వైనం**

**ఎస్ఎన్‌పాడులో బాలినేని ప్రమేయం లేకుండా మంత్రి నాగార్జునను ప్రకటించడంపై అసంతృప్తి**

**సమయం సమీపిస్తున్నా చక్కబడని మంత్రుల రాజకీయ పరిస్థితి**

**మంత్రుల నాయకత్వంపై వ్యతిరేక భావనలో ప్రజలు, వైకాపా క్యాడర్**

# జగన్‌లో ఓటమి భయం

**ప్రజా తిరుగుబాటు తప్పదని గ్రహించే స్వరం మార్పు**

**తెలుగుదేశం - జనసేనతో సుపరిపాలన అందిస్తాం**

**అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రజల్లో వ్యతిరేకత ఉన్నందునే అప్రజాస్వామిక విధానాలు నమ్ముకున్నాడు, జగన్ ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజాగ్రహానికి గురికావడం ఖాయమని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జగన్‌రెడ్డి స్వరం మారుతోందని గతంలో ఉన్న ధైర్యం, నమ్మకం పూర్తిగా సన్నగిల్లినట్టు తాజాగా ఆయన మాటల్ని బట్టి తెలుస్తోందని పేర్కొన్నారు. 2021లో ఎవరినీ లెక్కచేయకుండా అహంకారంతో విర్రవీగిన ముఖ్యమంత్రి, ఒకానొక సందర్భంలో 'నా వెంట్రుక కూడా పీకలేరు' అన్న విషయం ప్రజలు గుర్తించాలన్నారు. అదేవ్యక్తి ఇప్పుడు పీకేసినా పర్వాలేదు అంటున్నాడని ఎద్దేవా చేశారు. 2021లో 'నా వెంట్రుక కూడా పీకలేరు' అన్న వ్యక్తే, 2022లో నన్ను నమ్మండి అని ప్రజల్ని వేడుకునే పరిస్థితికి వచ్చాడని, 2023 వచ్చేసరికి మరింత దిగజారి 'మిమ్మల్నే నమ్ముకున్నాను' అనే దీనావస్థకు వచ్చాడని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఏకంగా ప్రజలు ఇక తనను, తన ప్రభుత్వాన్ని నమ్మడం



లేదని గ్రహించి, చివరకు 'ఓడిపోయినా పరవాలేదు... సంతోషంగా దిగిపోతాను' అనడం ఆయనలో పరాకాష్టకు చేరిన ఓటమి భయానికి నిదర్శనం అన్నారు. ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందన్న భయంతోనే జగన్‌రెడ్డి, అనేక రకాలుగా అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతున్నాడని ధ్వజమెత్తారు. జగన్ అక్రమాల కారణంగానే ఈ ఏడాది జనవరి 5న రావాల్సిన ఓటర్ జాబితా 22న విడుదలైందన్నారు. అద్దంకి నియోజకవర్గంలో పలు చోట్ల ఓటర్ల జాబితాలో ప్రభుత్వం అనేక అవకతవకలకు, అక్రమాలకు పాల్పడిందనేది వాస్తవం. ప్రజలు తనకు, తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారన్న భయంతోనే జగన్ చివరకు దొంగ ఓట్లను, నకిలీ ఓటర్లను నమ్ముకునే దుస్థితికి దిగజారాడన్నారు.

ప్రజల సొమ్ముతో రాష్ట్రంలో చేసుకుంటున్న ప్రచారం చాలదన్నట్లు డబ్బులిచ్చి మరీ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జగన్‌రెడ్డి మాట్లాడిన మాటలు ఆయన్ని పట్టిపీడిస్తున్న ఓటమి భయానికి నిదర్శనమని తెలిపారు. రాష్ట్రంలో జరిగే ఎన్నికలు జగన్ రెడ్డికి, వైసీపీకి చివరి ఎన్నికలలని, ఒక్కఛాన్స్ అని గతంలో బతిమాలితే నమ్మి ప్రజలు అధికారమే ఇచ్చారన్నారు. జనం ఇచ్చిన ఒక్క ఛాన్స్ అయిపోయిందని, బటన్ నొక్కి మరీ ప్రజలకు సంక్షేమం అందించానని జగన్ చెప్పుకోవడమే గానీ, ఆయన మోసకారి సంక్షేమంపై ప్రజలు సంతోషంగా లేరని కూడా తేలిపోయిందన్నారు. వాస్తవాలన్నీ

మిగతా 3లో







7 లో...

# ప్రకాశాన్ని ప్రగతిపథంలో నడిపించుకుందాం

**సమిష్టిగా జిల్లాను అభివృద్ధి చేద్దాం**

**అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**పోలీస్ పెరేడ్ మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ దినేష్‌కుమార్**

**ఆకట్టుకున్న స్టాల్స్, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు**

## కరణం బలరాంచే గణతంత్ర దినోత్సవం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి ఆధ్వర్యం లో గణతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్‌డివో కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా కరణం బలరాం హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర వీధుల త్యాగఫలం ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్యం రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున పూర్తి స్వాతంత్ర్యంగా ప్రకటించుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో సరోజిని, తహశీల్దార్ ప్రభాకర్‌రావు, మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాస రావు, వైస్ ఛైర్మన్‌లు బొనిగల జైసన్‌బాబు, శిఖాకొల్లి రామసుబ్బులు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, బత్తుల అనిల్, కంపా అరుణ్, షేక్ కబీర్, కళ్యాణం విజయ్‌ప్రకాష్, చిలుకోటి శ్రీనివాసరావు, వాసిమల్ల వాసు, కట్టా గంగయ్య తదితర వైసీపీ నాయకులు, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉమెన్స్ కళాశాలలో రిపబ్లిక్ డే

చీరాల, మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవ వేడుకను శుక్రవారం స్థానిక యార్లగడ్డ అన్నపూర్ణ ప్రభుత్వ మహిళా కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించి, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిహెచ్ రమణమ్మ మాట్లాడుతూ జెండా వందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పోలవరం వెంకటేష్ ప్రసాద్‌ను ఆహ్వానించామని అన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచం లోనే లిఖిత రాజ్యాంగంగా గుర్తించబడిందని, సౌమ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగంగా అవతరించబడిందని అప్పటి నుంచి జనవరి 26వ తేదిన గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిపిఎమ్ఆర్ నీలకుమారి, అధ్యాపక సిబ్బంది తదితరులున్నారు.



## ఛారిటబుల్ ట్రస్టు చేయూత

కారంచేడు, మేజర్ న్యూస్: పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థు లకు కేలం రామకోటేశ్వరరావు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు అందజేశారు. మండలంలోని స్వర్ణ గ్రామం లోని హైస్కూల్లో శుక్రవారం రిపబ్లిక్ డే సందర్భంగా గత సంవత్సరం పదో తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు బహుకరించారు. ఈ సందర్భంగా వరుసగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ. 2,500లు, రూ. 1,500లు, రూ. 1,000ల నగదును ట్రస్టు ఛైర్మన్ కేలం రామ్మోహనరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం మధుసూధనరావు, ఎం వసంతరావు, ఎం సాంబయ్య, టి మల్లిఖార్జునరావు, పి జగన్‌మోహనరావు, ఎం నాగేశ్వరరావు, ఎం బోషయ్య తదితర గ్రామ పెద్దలు, హైస్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ గ్రంథపాలకురాలుగా ధనమ్మ

చీరాల, మేజర్‌న్యూస్: ఉత్తమ గ్రంథపాలకురాలుగా డి ధనమ్మ కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంది. ఒంగోలు పోలీస్



పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం రిపబ్లిక్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలో డి ధనమ్మకు ఈ గౌరవ దక్కింది. గ్రంధాలయ యొక్క విశిష్టత వివరించేందుకు డి ధనమ్మ ఎన్నో అవగాహన కార్యక్రమాలను నిర్వహించినందుకు గాను ఆమెకు ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈ సందర్భంగా గ్రంధాలయ సంస్థ ఛైరమన్ రాజగుర్ల వెంకట సుశీల, సెక్రటరీ కాసు ఆదిలక్ష్మి తదితరులు డి ధనమ్మను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ ఆక్స్‌ఫర్డ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పామూరు రోడ్ లోని బిఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ లోని స్పోర్ట్స్ అకాడెమీ నందు శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో, ఆటపాటలు,మరియు తైక్వాండో మాస్టర్ సలాం ఆధ్వర్యంలో నిర్వహించిన విన్యాసాలతో అలరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకి బహుమతులను ప్రదానం చేసి మిఠాయిలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కందుకూరు మండల ఎంఇఓలు సుబ్బారెడ్డి, ప్రసాద్ , బిఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు లు పాల్గొని విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల గురించి,భారత దేశ గొప్పతనం గురించి విద్యార్థులకి వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి నరేంద్ర బాబు,స్కూల్ డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున,నజీర్, సునీత,ప్రీ ప్రైమరీ సుమతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.





## బిజెపిఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ జాతీయ పతాక ఆవిష్కరణ

కందుకూరు, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ కార్యక్రమంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చుకొని ఎందరో త్యాగధనుల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్య ఫలితాలను పొందుటకై రాజ్యాంగాన్ని తయారు చేసుకొని ఫలితాలను అనుభవిస్తున్నాము అని వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, పట్టణ శాఖ అధ్యక్షులు మన్నే పల్లి వర ప్రసాదరావు, కో కన్వీనర్ జొన్నాదుల సురేష్ ,జిల్లా యస్. టి. మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం, ఉపాధ్యక్షులు అమలనాధుని మాల్యాద్రి నాయుడు, బొర్రా కోటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి చుండి మురళీధర్, ఓబీసీ మోర్చా పట్టణ శాఖ అధ్యక్షులు మాటూరి రమేష్ నాయుడు , కోశాధికారి చిన్ని పాండురంగయ్య ,సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య, ఘట్టమనేని హరి బాబు,గొడ్డతి రాఘవ, ఉన్నం భాస్కరరావు, డాల్డా సుబ్రహ్మణ్యం డాక్టర్ గౌరీ శంకర్ తదతరులు పాల్గొన్నారు.



## శ్రీగౌతమి విద్యా సంస్థల్లో రిపబ్లిక్ డే

చీరాల, మేజర్ న్యూస్: ప్రముఖ విద్యా సంస్థ అయిన శ్రీగౌతమి విద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాగరత్నం హాస్పటల్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు యార్లగడ్డ అనిల్ చౌదరి ముఖ్య అతిధిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా అనిల్ చౌదరి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితం గా మనకు స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కమాండోస్ యొక్క విన్యాశాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ఎంసిహెచ్ వెంకటేశ్వర్లు(ఎంవి), డైరెక్టర్ లు కె వెంకటరావు, ఎన్‌వి శ్యాంప్రసాద్, ప్రిన్సిపాల్ పాల్ రూఫస్, కళాశాల డైరెక్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వాకర్స్ అసోసియేషన్‌చే రిపబ్లిక్ వేడుక

చీరాల, మేజర్ న్యూస్: వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకను ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్‌ఆర్ అండ్ పిఎం హైస్కూల్ క్రీఢా ప్రాంగణంలో శుక్రవారం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున రిపబ్లిక్ డే గా ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం అందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజనేయులు, మధు సూధనరావు, దోగుపర్తి వెంకట సురేష్, వలివేటి మురళీకృష్ణ, సుభాషిణి, నారాయణ మూర్తి తదితర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమీషనర్‌గా కెవి కృష్ణారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నూతన మున్సిపల్ కమీషనర్‌గా కెవి కృష్ణారెడ్డిని నియమించారు. ఈయన బద్వేలు కమీషనర్‌గా పని చేస్తున్నారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా కెవి కృష్ణారెడ్డిని కందుకూరు కమీషనర్‌గానియమించగా ఇక్కడ పనిచేస్తున్న ఎస్ మనోహర్‌ను అమలాపురం కమీషనర్‌గా నియమించారు.

## ఇంటూరినాగేశ్వరరావును కలిసిన బెంగుళూరు టిడిపి ఫోరం సభ్యులు



కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు బెంగుళూరు టిడిపి ఫోరం సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సభ్యులు నాగేశ్వరరావును సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం మరింతగా కష్టపడాలని సూచించారు.

## మున్సిపల్ కార్యాలయంలో రిపబ్లిక్ డే

చీరాల రూరల్, మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవ వేడుకను శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ రాజ్యం కోసం ప్రకటన చేసి ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదిన పూర్ణ స్వరాజ్య సమితి దినోత్సవం జరపాలని జాతికి పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె రామచంద్రారెడ్డి, డీఈ పి యేసయ్య, ఏఈ కట్టా రవి తదితర మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## మురళికి కరణం వెంకటేష్ పరామర్శ

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు సాక్షి విలేకరు కడియం మురళిని పరామర్శించారు. మురళి గారి తండ్రి అయిన విశ్రాంత ఆర్‌టిసి ఉద్యోగి కడియం లక్ష్మణరావు మరణించిన విషయం తెలుసుకున్న కరణం వెంకటేష్‌బాబు శుక్రవారం మురళి నివాస గృహానికి చేరుకుని లక్ష్మణరావు పార్ధీవ దేహానికి పూలమాల వేసి, ఘన నివాళి అర్పించారు. అనంతరం మురళీని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మురళిని పరామర్శించిన వారిలో జంజనం శ్రీనివాసరావు, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్. బోయిన రాఘవ, మీడియా మిత్రులందరున్నారు.



## దక్షిణ భారతదేశంలో యోగాసనాలలో ప్రతిభ ఘనపరిచిన బావేష్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: భావేష్ యోగాసనంలో దక్షిణ భారత స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించిన కామినేని భావేష్ ను మండల విద్యాశాఖ అధికారి టి.నవీన్ కుమార్ సత్కరించారు. శుక్రవారం మండలంలోని కామినేని వారి పాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భావేష్ ను ఆరంబాక సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దాసరి శ్రీనివాసరావు మెమోటాలతో దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ మారుమూల గ్రామమైన కామినేని వారి పాలెం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 2021-22 సంవత్సరంలో ఆరవ తరగతిలో నవోదయ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించి జవహర్ నవోదయ నందు మద్దిరాలలో విద్యను అభ్యర్థిస్తున్నాడు. అక్కడ పాఠశాల ప్రణాళికలు అనుసరిస్తూ యోగాలో శిక్షణ తీసుకుంటూ రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించారన్నారు. పంజాబ్ లో జరిగిన అండర్ 19 జాతీయ స్థాయి పోటీలో తృతీయ స్థానంలో నిలిచి అనేక పథకాలు సాధించారన్నారు. భావేష్ తల్లిదండ్రులు కామినేని సురేష్ మాధవి లను గ్రామంలోని పెద్దలంద రూ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంషుద్దీన్ కేకేఆర్ బాబుజి పి. సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

## పేదల పక్షాన నిలబడేది కాంగ్రెస్ పార్టీ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పేదల పక్షాన నిలబడి పోరాటం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ నే అని రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ కేసన రామ కోటేశ్వరావు అన్నారు. శుక్రవారం చెరుకుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆధ్వర్యంలో గుంటూరులో కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నారు. కావున ఈ సమావేశానికి రేపల్లె నియోజకవర్గం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి వెళుతున్నామని ఆయన తెలిపారు. అలాగే రిపబ్లిక్ డే సందర్భంగా చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండే సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుబోయిన సాంబశివారెడ్డి, పెరికల మురళి, న్యాయవాది కేసాని జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోవిలంపాడు సచివాలయంలో జెండా ఆవిష్కరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని కోవిలంపాడు సచివాలయంలో జాతీయ జెండాను గ్రామ సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి ,పలువురు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి దేశప్రజలను విముక్తి చేయడానికి స్వాతంత్ర్య సమర యోధులు వివిధ మార్గాలలో పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారని అదేవిధంగా మహనీ యుల త్యాగాలను స్మరించుకుని పోరాటాలను స్ఫూర్తిగా తీసుకుని యువత పయనించాలని సమాజాభివృద్ధికి ప్రతిఒక్కరూ పాటుపడాలని మహనీయుల ఆశయసా ధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఖాదరబీ బుజ్జి, యంపిటిసి జి.యస్.వెంకటేశ్వర్లు, పంచా యితీ సెక్రటరీ జి.మహేష్, టి.యల్.నారాయణ, ఖాదర్ బాషా,ప్రభాకర్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







చెరుకుపల్లి, మేజర్ న్యూస్: ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తహసిల్దార్ బి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ను ఆవిష్కరించి వందనం చేశారు. పాఠశాల విద్యార్థుల చేత జాతీయ గీతాలు అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగం ను రూపొందించడం జరిగిందన్నారు. జనవరి 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మంచాల కిషోర్ బాబు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలో అన్ని పాఠశాలలో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో జండా ఆవిష్కరణ చేశారు.

**గణతంత్ర వేడుకల్లో తాత శంకర్రావు**

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఈరోజు గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం రాజ్యాంగాన్ని మనకి అందించిన మహనీయులను స్మరించుకోవటం మన అదృష్టమని బాపట్ల జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి తాత శంకర్రావు అన్నారు. చెరుకుపల్లి పంచాయతీ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ రాజ్యాంగం ద్వారా అట్టడుగు వర్గాల వారికి న్యాయం చేకూరే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. జనవరి 26వ తేదీన రాజ్యాంగాన్ని అమలుపరిచిన దినోత్సవం అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈ. విజయబాబు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో....**

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు పరిధిలో శుక్రవారం 75 వ గణతంత్ర వేడుకలు మండల పరిధిలోని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో స్థానిక మండల కార్యాలయాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,జాతిపిత మహాత్మా గాంధీ తదితర జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు.ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు, జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ,తహసిల్దారు డి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్,ఎంపిటీసీ కౌతరపు పద్మావతి,కార్యాలయాల సిబ్బంది,పలువురు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## మండల కేంద్రమైన నగరంలో ....







నగరం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన నగరంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ రాజ్యాంగ ప్రథాత రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ అంటూ రాజ్యాంగం కేవలం న్యాయవాదులు సమర్పించిన పత్రం కాదన్నారు. దేశ ప్రజల జీవితాలను నడిపే వాహనమని, రాజ్యాంగ స్ఫూర్తి ఎల్లప్పుడూ నిలిచి వుంటుందన్నారు. తొలుత ఎన్‌సిసి క్యాడెట్ల కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పూషడపు వెంకటనారాయణ, ఇంటర్మీడియెట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ వల్లభనేని విష్ణువర్ధనరావు, డాక్టర్ పంచుమర్తి శ్రీనివాసరావు, ఆర్. ప్రసన్నబాబు, ఎన్‌సిసి ఆఫీసర్ వి. సాంబమూర్తి, అధ్యాపకులు, అధ్యాపకేతర, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ చక్రపాణిప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించిన వారిలో ఎంపీపీ శ్రీకృష్ణయ్య, జడ్‌పీటీసీ సభ్యురాలు మాన్యం నాగమణి, మాజీ ఎంపీపీ చందోలు దేవదాసు, మాజీ జడ్‌పీటీసీ సభ్యుడు వి. ప్రేమసుధాకరరావు, ఎంఇఓ కె. హరిబాబు, ఇతర అధికారులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అంకెం శివనాగేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీలు వెంకటరావు, కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## మౌంట్ పోర్ట్‌లో ....



రేపల్లె మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థి దేశ స్వాతంత్రం కోసం రాజ్యాంగం కోసం ప్రాణాలను అర్పించిన త్యాగమూర్తులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హవల్దార్ ముఖేష్ అన్నారు శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మౌంట్ పోర్ట్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ముందుగా జాతీయ పతాకాన్ని ఎగరవేసి జెండా వందనం చేశారు ఈ సందర్భంగా హవల్దార్ మాట్లాడుతూ బాబా సాహెబ్ మేధశక్తి కి నిదర్శనం భారత రాజ్యాంగం అన్నారు. వ్యక్తి కి స్వేచ్ఛ నీ,అందరూ సమానం అనే హక్కు నీ కల్పించిన సామాజిక గ్రంథం మన రాజ్యాంగం అని తెలిపారు.
రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు స్వేచ్ఛ వాయువులు అనేవి ఈ విశాల భారత్ లో కి అడుగుపెట్టినవి.తద్వారా కుల ,మత, లింగ ,బాషా బేధాలు లేకుండా అందరూ సమానము అని చెప్పిన గొప్ప విప్లవం సృష్టించినది ఈ రాజ్యాంగం అన్నారు.నేటి మన దేశ భవిష్యత్ కి ఆర్థిక, రాజకీయ ,వ్యాపార,కార్మిక , సామజిక సంస్కరణ ల దిక్సూచి మన రాజ్యాంగం ఇంతటి గొప్ప రాజ్యాంగం అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ కిరణ్ కుమార్ ఉప ప్రధానోపాధ్యాయులు బ్రదర్ జాన్ పాల్, బ్రదర్ చందన్, అలెగ్జాండర్ విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు విద్యాసంస్థలలో ....



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దేశానికి స్వాతంత్ర్యం సాధించడానికి మహనీయులు చేసిన త్యాగాలను స్ఫూర్తిదాయకంగా తీసుకుని నేటిబాలలు రేపటి పౌరులుగా సమాజాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి అన్నారు. శుక్రవారం కదిరి విద్యాసంస్థల్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జెండా ఆవిష్కరించిన పార్థసారథి మాట్లాడుతూ దేశానికి వ్యవసాయం జీవనాదారం అని వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు రైతులకు వ్యవసాయ రంగంలో తీసుకోవలసిన మెళకువలు జాగ్రత్తలు వివరించి అభివృద్ధి చేయడానికి కృషిచేయాలని అదేవిధంగా విద్యార్థులు పట్టుదలతో మంచిప్రతిభ కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించి అధ్యాపకులకు విద్యాసంస్థకు యాజమాన్యానికి మంచిపేరు గుర్తింపు తీసుకురావాలని అన్నారు. అనంతరం ఇటీవల వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రీడలలో మంచిఫలితాలు సాధించి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడలలో నియోజకవర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతి అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, కళాశాలల డీన్స్ డాక్టర్ త్రిమూర్తులు, డాక్టర్ వీరన్న గౌడ్, గ్రామపెద్దలు, అధ్యాపక విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేమూరు ఎండిఓ కార్యాలయంలో ....



వేమూరు,(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: మండల కేంద్రమైన వేమూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం 75 వ గణంత్ర దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమంలో జడ్పీటీసీ గాజుల హేమ లత, ఎండిఒ,వైస్ ఎంపీపీ,ఎంపిటీసీ సభ్యులు, మండల అధికారులు పాల్గొన్నారు.

**ఉలవపాడు మండలంలో....**

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన ఉలవపాడులో మండల రెవెన్యూ కార్యాలయం, మండల ప్రజా పరిషత్, ఐ.సి.డి.ఎస్. కార్యాలయం, పోలీస్ స్టేషన్,ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో హాస్పిటల్స్, సచివాలయాల తోపాటు ఇతర ప్రభుత్వ కార్యాల యాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యా యులు జాతీయ జెండాను ఎగుర వేశారు.





# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఒంగోలులో అట్టహాసంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు రాజకీయ పార్టీలు, విద్యా సంస్థలు, ప్రజా సంఘాలు ఘనంగా నిర్వహించి, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మహనీయుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

**వైసిపీ జిల్లా కార్యాలయంలో.....**

వైఎస్‌ఆర్సిపి పార్టీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి హాజరైన జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైఎస్‌ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు నగర అధ్యక్షుడు శంకర్రావు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు వాసన్న అభిమానులు, కార్యకర్తలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**జనసేన పార్టీ కార్యాలయంలో....**

జనసేన జిల్లా కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఒంగోలు నగర అధ్యక్షులు, మలగా మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, మొహమ్మద్ యూనిస్, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు శ్రీదేవి బొందిల, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్,శేఖర్ మద్దులూరి,ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, ఆర్ కె నాయుడు ముత్యాల, కార్యక్రమల కమిటీ సభ్యులు మేడిశెట్టి సుబ్బారావు, బొందిల మధు, ఒంగోలు నగర కార్యదర్శులు ఆకుపాటి ఉష, గోవింద్ కోమలి, మాల్యాద్రి నాయుడు, జనసేవ శ్రీనివాస్, మాదాసు సాయి నాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**బిజేపి కార్యాలయంలో.....**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్యయాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, దారా సాంబయ్య, రాయపాటి అజయ్, బాసుపల్లి రాజశేఖర్, సీతారామయ్య, సత్యవతి, కృష్ణవేణి, కాటా రాధాకృష్ణ మూర్తి, కొఠారి సుధాకర యాదవ్, మధు యాదవ్, తిరుమల, సంజీవ కుమార్ యాదవ్, పెట్లూరి ప్రసాదరావు, చల్లా శ్రీనివాసరావు, శివ.రవికుమార్, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



**అల్లూరికి బాలినేని, మాగుంట నివాళి...**

75వ గణతంత్ర వేడుకల్లో భాగంగా ఒంగోలు గుంటూరు రోడ్‌లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమరయోధులు విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఎమ్మెల్యే బాలినేని, ఎంపి మాగుంట పూలమాలవేసి నివాళులర్పించారు. వైసీపీ నాయకులు రావూరి బుజ్జి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత మాజీ ఏఎంసీ చైర్మన్ అయినా బత్తిన ఘనశ్యాం, కటారి శంకర్, బెల్లం సత్యనారాయణ, వైసిపి జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గంటా రాము, అధికార ప్రతినిధి సైదా, కార్పొరేటర్ అంబటి ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు జుల్లపల్లి సురేష్, 5వ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు నాగరాజు, పెండ్యాల శ్రీను, అరవింద్, ముత్తు. ఖాదర్ భాషా, రమేష్, వేణు, పూర్ణ,వాసు, రాకి, రసూల్ పాల్గొన్నారు.

**పిడిసీసీ బ్యాంకులో.....**

పిడిసిసి బ్యాంక్ కార్యాలయ ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్యాంకు ఛైర్మన్ వై.యం ప్రసాద్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో ఈదా కోటిరెడ్డి, బ్యాంకు జి.యం కే. రాఘవయ్య, సీనియర్ అధికారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

**సివియన్ క్లబ్‌లో....**

ఒంగోలులో సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను క్లబ్ అధ్యక్షులు తాతా శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1927లో సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ కార్యదర్శిగా ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వ్యవహరించటం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మొగలిపువ్వు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పోగుల మురళి కార్యవర్గ సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు, బూచి వనమాలి, ఉన్నవ శేషుబాబు యేసుపోగు ఏసుదాసు, తిరుమల శెట్టి శ్రీరామమూర్తి క్లబ్ మేనేజర్ భవనం శివారెడ్డి, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**జాతిపిత మహాత్మా గాంధీకి ఘననివాళి గద్దలగుంటలో....**

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గద్దలగుంటలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు, గద్దలగుంట మునిసిపల్ శానిటేషన్ మేస్త్రీలు జలపల్లి పాపారావు, కొల్లా మల్లికార్జునరావు, సచివాలయం సెక్రెటరీ రాము, తోటపల్లి మనోహర్, కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఓగిరాల రాధాకృష్ణమూర్తి ఆరిగ శ్రీనివాస్, శ్రీ ప్రసన్న చెన్నకేశవ దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాధరావు, సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ ఈదుపల్లి అంకబాబు,ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**ఆంధ్రకేసరీ విశ్వ విద్యాలయంలో....**

ఒంగోలులోని విశ్వ విద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మారెడ్డి అంజి రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మరో ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ హరిబాబు, ఏకేయూ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజమోహన్, యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణి, సి.డి.సి. డీన్ డాక్టర్ డి. వెంకటేశ్వర రెడ్డి, ఓ.ఎస్.డి. డాక్టర్ కె.వి.ఎన్. రాజు, డి.ఓ.ఏ. డాక్టర్ జి.సోమ శేఖర, సి.ఈ. డాక్టర్ జ్ఞానేశ్వర్ రెడ్డి, వుమెన్స్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఏ. భారతీ దేవిలతో బాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో....**

స్థానిక డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 75వ గణతంత్రవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. కళ్యాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ యూనియన్ కన్వీనర్ విద్యుల్లత, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతులు శ్రీనివాసరావు, సుధారాణి, ఐకిఎస్సి కోఆర్డినేటర్ కుసుమ కుమారి, శ్రీనివాసులు రెడ్డి, యామిని అమ్మాజీ, సురేష్ కుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ గణతంత్ర వేడుకలును విజయవంతం చేశారు.



## జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్థానిక పోలీసుస్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వై.ప్రసాద్ జిల్లా ఉత్తమ హెడ్ కానిస్టేబుల్ అవార్డు ప్రశంసాపత్రం అందుకున్నారు. శుక్రవారం ఒంగోలులో పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజలకు పోలీసుశాఖకు ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ ఏయస్ దినేష్ కుమార్, ఎస్పీ మల్లికాగర్గ్ చేతులమీదుగా అవార్డు ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు మండలానికి చెందిన పలువురు ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు ఉత్తమ అవార్డు అందుకున్న ప్రసాద్‌కు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రులకు మద్దతు లభించేనా?

**మొదటి పేజీ తరువాయి** వైకాపా క్యాడర్‌లో ఆగ్రహానికి, అసంతృప్తికి కారణంగా ఉంది. దీంతో మంత్రి సురేష్ పాల్గొన్న సెమీ క్రిస్మస్ వేడుకలు, నూతన సంవత్సర వేడుకలు, విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పరిచయ కార్యక్రమం ఏ కార్యక్రమమైనా స్థానిక క్యాడర్ మంత్రి సురేష్ నాయకత్వాన్ని విభేదిస్తూ దూరంగా వెళుతున్నారు. వారిని దారిలోకి తెచ్చుకోవడంలోనే సమయం గడచిపోతుండటంతో ఎన్నికల నాటికి వైకాపా ఒకతాటిపైకి వచ్చే పరిస్థితులు కనిపించకపోవడంతో మంత్రి సురేష్ వర్గీయుల్లో ఆందోళన నెలకొంది. అదే విధంగా సంతనూతలపాడు నియోజకవర్గంలో మంత్రి నాగార్జున నాయకత్వాన్ని స్థానిక క్యాడర్ విభేదిస్తోంది. ఇందుకు ప్రధాన కారణం తొలి నుంచి సంతనూతలపాడు నియోజకర్గంలో వైకాపా క్యాడర్ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అదేశాల మేరకు నడుచుకుంటూ వస్తున్నారు. ఈ క్రమంలో 2019 ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే సుధాకర్‌బాబుకు అక్కడి క్యాడర్ అండగా నిలిచి గెలిపించారు. అయితే ఈసారి బాలినేని ప్రమేయం ఏ మాత్రం లేకుండా అధిష్టానం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంది. బాలినేని సొంత వ్యక్తిగా ఉన్న సుధాకర్‌బాబును పక్కన పెట్టడం సంతనూతలపాడు క్యాడర్‌లో తీవ్ర అసంతృప్తి రేగుతోంది. అక్కడి పరిస్థితిని చక్కబెట్టేందుకు అధిష్టానం ప్రయత్నించినా ప్రయోజనం కనిపించలేదు. కొండపి మాదిరిగానే అక్కడ కూడా పార్టీ వర్గీయులు మంత్రి నాగార్జున నాయకత్వం తమకు వద్దని తెగేసి చెబుతున్నారు. సొంత వర్గీయులను తమ బాటలో తెచ్చుకోవడం మంత్రి నాగార్జునకు తలకు మించిన భారం కావడం, సమయం తక్కువగా ఉండటంతో మంత్రి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఎన్నికలకు మరో రెండు నెలలు మాత్రమే ఉండటం సంతనూతలపాడు, కొండపిలో సొంత పార్టీ మద్దతు పెద్దగా లేకపోవడం, ప్రజల్లో వ్యతిరేకత కారణాలతో కొత్త ఫార్ములతో ముందుకు వచ్చి మంత్రులకు బాధ్యతలు అప్పజెప్పిన వైకాపాకు పరిస్థితి కుదుటపడలేదనే చెప్పాలి.

## జగన్‌లో ఓటమి భయం

**మొదటి పేజీ తరువాయి** అర్థమయ్యే దేవుడిదే భారం... సంతోషంగా దిగిపోతాను అని వైరాగ్యంగా మాట్లాడుతున్నాడని రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం రాష్ట్రంపై వేసిన జగన్ రాష్ట్ర సంపద పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదనే వాస్తవాన్ని ప్రజలు గమనించారు. కల్తీ మద్యం అమ్ముతూ వేలకోట్లు గడించిన జగన్‌రెడ్డి అదే మద్యాన్ని అడ్డం పెట్టుకొని వచ్చే ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టడానికి ప్రయత్నిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.4 కోట్లు ఇండియా టుడేకి దారబోసి.. పెయిడ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసుకుని ఆ సభలో విద్యా వ్యవస్థ గురించి మాట్లాడడం మానేసి.. దిక్కుమాలిన రాజకీయ ప్రసంగాలు చేయడం ఏంటని ధ్వజమెత్తారు. నాణ్యమైన విద్యలో 2018 నాటికి 3వ స్థానంలో ఉంటే ఇప్పుడు 19వ స్థానానికి పడిపోవడం జగన్ రెడ్డి అసమర్థత వలనే అని ప్రశ్నించారు. 2022-23కి గాను కేంద్రం విడుదల చేసిన 'ఫౌండేషనల్ లెర్నింగ్, న్యూమరసీ నివేదిక' ప్రకారం దేశంలో ఏపీ 29వ స్థానంలోకి దిగజారిందనేది నిజం కాదా అన్నారు. తెలుగుదేశం- జనసేన ప్రభుత్వం మంచి సుపరిపాలన అందిస్తుందన్న నమ్మకంతో ప్రజలు ఉన్నారని వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలియజేశారు.

## గంగమ్మ తల్లికి పూజలు చేసిన బూచేపల్లి

### రాజానగరంలో ఎన్నికల ప్రచారం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో పుణ్యక్షేత్రమైన గుంటి గంగాభవాని అమ్మవారి సన్నిధిలో దర్శి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ కమిటీ చైర్మన్ కోసనా గురు బ్రహ్మం వారికి ఘన స్వాగతం పలికారు. శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. గుంటి గంగమ్మ అమ్మవారి పూజల చేసిన అనంతరం మండలంలోని రజానగరం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్ రెడ్డి, కోట రామిరెడ్డి, గొల్లపాటి మోషే, రాష్ట్ర సమితి కార్యదర్శి ఐవి సుబ్బారెడ్డి, పులి ప్రసాద్ రెడ్డి, గంగిరెడ్డి శివా రెడ్డి, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, మందా శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవలో గౌస్‌బాషాకు ప్రశంసాపత్రం



సి.ఎస్.పురం,మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామానికి చెందిన హ్యూమన్ రైట్స్ సమన్వయ కర్త, సమాజ సేవకుడు డాక్టర్ షేక్ గౌస్ బాషాకు జిల్లా ఉత్తమ సమాజ సేవకుడుగా గుర్తించి ప్రశంసాపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఏయస్ దినేష్ కుమార్ అందజేశారు. శుక్రవారం ఒంగోలు పెరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధరంగాలలో సేవలు అందిస్తూ సమాజాభివృద్ధికి చేస్తున్నకృషి అదేవిధంగా మారుమూల ప్రాంతానికి చెందిన పిల్లలకు విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి ఉత్తమ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గౌస్‌బాషాను అభినందించారు.

## సమాజంలో పౌరులు అందరూ సమానులే



రేపల్లె, మేజర్‌న్యూస్: సమాజంలో ప్రతి వ్యక్తి చట్టం దృష్టిలో సమానులేనని రాజ్యాంగం లో పొందుపరిచిన విషయం ఇదేనని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక న్యాయస్థానాల ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి మానవునికి అనేక హక్కులను కల్పించిందని హక్కులను కాపాడుకుంటూ జీవితాన్ని ముందుకు సాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జగదీష్ కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రూప శ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు, న్యాయవాదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వీఆర్వో అవార్డు అందుకున్న రాంబాబు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం పరిధిలోగల సోడాయపాలెం విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న పి రాంబాబు ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపికై శుక్రవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవం వేడుకలలో రెవిన్యూ డివిజనల్ పరిపాలన అధికారి జాన్ విక్టర్ చేతుల మీదగా ఉత్తమ విఆర్ఓ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్వో రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విధి నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు కలుగకుండా తన వద్దకు వచ్చిన ప్రతి రైతుకు శక్తి వంచన లేకుండా కృషిచేసి వారి పనిని పూర్తి చేస్తానని రానున్న కాలంలో మరింతగా శ్రమించి తన విధి నిర్వహణ నెరవేరుస్తానని ఆయన తెలిపారు ఉత్తమ ఉద్యోగి గా ఎంపిక చేసిన తాసిల్దార్ మల్లికార్జునరావుకు ఆర్డీవో హేలా షారోన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ వ్యవసాయ శాఖ అధికారిగా మీరయ్య



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా,వేమూరు నియోజకవర్గం మండల కేంద్రమైన భట్టిప్రోలు మండల వ్యవసాయ శాఖ అధికారి జి మీరయ్య ఉత్తమ వ్యవసాయ శాఖ అధికారిగా అవార్డు అందుకున్నారు.శుక్రవారం రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రమైన బాపట్లలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మీరయ్యకు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా చేతుల మీదుగా ఉత్తమ వ్యవసాయ శాఖ అధికారిగా అవార్డు ప్రధానోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ మాజీ ఉప సభాపతి, బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి,జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ సత్తార్,జిల్లా ఎస్పీ వకుల్ జిందా ల్,రేపల్లె ఏ డి ఏ సయ్యద్ హక్తర్ హుస్సేన్,తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. భట్టిప్రోలు వ్యవసాయ అధికారి మీరయ్యకు అవార్డు రావడం పట్ల భట్టిప్రోలు మండల రైతులు, ఆర్ బి కే సిబ్బంది అభినందనలు వ్యక్త పరిచారు.

# జయహో బీసీ యాత్రలను విజయవంతం చేయండి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేర,రాష్ట్ర మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు సూచనల ప్రకారం రెండు రోజుల పాటు జరగనున్న" జయహో బీసీ" యాత్రను విజయ వంతం చేయాలని వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు(చిన్ని )కోరారు.శుక్రవారం విలేక రులతో ఆయన మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గం మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో "జయహో బిసి" కార్యక్రమం శనివారం ప్రారంభ మవుతుందన్నారు. భట్టిప్రోలు లోని కూరగా యల మార్కెట్ వద్ద గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో "జయహో బిసి" ప్రారంభ సభ జరుగనున్నదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ ప్యొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు.ఈ సందర్భంగా వేమూరు నియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,బీసీ సోదరులు,అలాగే జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మల్లికార్జునరావు కోరారు.కళ్యాణమండపం లో సమావేశం అయిన అనంతరం బైక్ ర్యాలీతో "జయహో బీసీ" కార్యక్రమం మొదలవు తుందన్నారు.

**మొదటిరోజు షెడ్యూల్ ప్రకారం బైక్ ర్యాలీ**

భట్టిప్రోలు నుండి పెదపులివర్రు, వెల్లటూరు,కోటిపల్లి, దోనేపూడి,గ్రామాల లో నుండి,ర్యాలీ గా కొల్లూరు చేరుకుంటుందన్నారు.కొల్లూరులో భోజన విరామం ఉంటుందన్నారు.విరామం అనంతరం కొల్లూరు నుండి వేమూరు లోని ఎన్టీఆర్ పురవేదిక వద్ద కు చేరిన తదుపరి ర్యాలీ మొదటిరోజు ముగుస్తుందన్నారు. రెండవ రోజు ఆదివారం ఉదయం 9.00గం లకు వేమూరు ఎన్టీఆర్ పురవేదిక వద్ద నుండి ర్యాలీ ప్రారంభం అవుతుందన్నారు. ప్రారంభించిన ర్యాలీ జంపని,పోతుమర్రు, పెదపూడి,మూల్పూరు,మీదుగా మండల కేంద్రమైన అమృతలూరు గ్రామం చేరుకుంటుందన్నారు. అమృతలూరు గ్రామం నుండి ర్యాలీ వయా తురిమెల్ల,కొరుతాడిపర్రు,ఆల పాడు, మండల కేంద్రమైన చుండూరు గ్రామం చేరుకుంటున్నదన్నారు. అనంతరం ర్యాలీ ముగింపు జరుగుతుందని బట్టు తెలిపారు.వేమూరు నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశంపార్టీ,జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ రెండు రోజులపాటు ఈ ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నామని మల్లికార్జున రావు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీగా గుంటూరుకు



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా పదవి బాధ్యతలు చేపట్టి గుంటూరుకు వస్తున్న వైయస్ షర్మిల రెడ్డిని కలిసి శుభాకాంక్షలు చెప్పేందుకు శుక్రవారం రేపల్లె కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేసన రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రేపల్లె నుంచి సుమారు 50 కార్లతో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి బయలుదేరి వెళ్లారు. ముందుగా రేపల్లె టౌన్ లోని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం చెరుకుపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రేపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి గుంటూరులోని మెట్టు అంజిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసన వెంకట జగదీష్, పీసీసీ సెక్రెటరీ కోపనాతి నాగబాబు, గుడిపల్లి రవి బాపట్ల జిల్లా కార్యదర్శి, చెరుకుపల్లి మండల అధ్యక్షులు మండే రవి , నగరం మండల అధ్యక్షులు తుళ్లూరి నారాయణ, నిజాంపట్నం మండల అధ్యక్షులు కన్నా రత్నబాబు, బాపట్ల జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆలూరి నారాయణ, రేపల్లె టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వామి నారాయణమూర్తి, రేపల్లె టౌన్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రామనాథం సత్యనారాయణ, హైకోర్టు న్యాయవాదులు పడమటి యుగంధర్ , సొంటి గోపికృష్ణ, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి విధి నిర్వహణ చాలా ముఖ్యం



రేపల్లె మేజర్ న్యూస్: ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో అనేక ఒడిదుడుకులు ఎదురవుతాయని వాటిని అధిగమిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని రెవెన్యూ డివిజనల్ పరిపాలన అధికారి జాన్ విక్టర్ అన్నారు శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డివిజన్ పరిధిలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జాన్ విక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఉద్యోగ ధర్మంతో పాటు కొంత సమయం కుటుంబాన్ని కూడా కేటాయించాలని తద్వారా జీవితం ఆనందమయం అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ కు పద్మవిభూషణ్ ప్రకటించటం అభినందనీయం



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: తెలుగు చిత్ర పరిశ్రమ దిగ్గజం మెగాస్టార్ చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ ప్రకటించడం హర్షనీయమని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమ రౌతు అనురాధ పేర్కొన్నారు. శుక్రవారం వేమూరు లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మెగాస్టార్గా వెలుగొందితూ తెలుగు ప్రజలకు సినిమాల ద్వారా కాకుండా ట్రస్టులు ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్న చిరంజీవికి పద్మ విభూషణ్ ఆయన కీర్తి కిరీటం లాంటిదన్నారు.చిత్ర పరిశ్రమలో అనేక మందికి అవకాశాలు కల్పించి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.చిరంజీవి ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎంతోమంది రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారని ఇటువంటి మహనీయుని సేవలు కేంద్ర ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో మెగాస్టార్ చిరంజీవికి దేశంలోనే అత్యుత్తమైన టువంటి కీర్తి కిరటాలు అందుకునే విధంగా దేవుడు ఆయురారోగ్యాలు కల్పించాలని కోరారు.అదేవిధంగా తెలుగు నాట కళాకారులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల్లో అవకాశాల దక్కడం శుభ పరిణామన్నారు.అదే స్ఫూర్తితో ప్రజాసేవ పరమావధిగా భావించిన జనసేన పార్టీ నేత పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలకు సుపరిపాలన అందించాలనే తలంపుతో ముందుకు సాగుతున్నారని, జననేతకు రాష్ట్ర ప్రజలు అన్నివేళలా అండగా ఉండి రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు సోమరౌతు బ్రహ్మం,శ్రీనివాసరావు తదితరులున్నారు.

## ఉత్తమ రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా మౌనిక



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఉత్తమ రెవెన్యూ ఇన్స్పెక్టర్గా చెరుకుపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మౌనిక శుక్రవా రం ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భం గా రేపల్లెలోని రెవెన్యూ డివిజ నల్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెను ఘనంగా సత్కరించా రు. తాసిల్దార్ బి. వెంకటేశ్వర్లు వీఆర్వోలు వీఆర్ఏలు సిబ్బందిఆమెను అభినందించారు.

## మండల బూత్ కన్వీనర్లతో సమీక్ష సమావేశం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు అందరూ ఓటర్ల లిస్టు పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రేపల్లె నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ పుషడపు కుమారస్వామి అన్నారు.శుక్రవారం మండలంలోని కనగాల గ్రామంలో క్లస్టర్ 9 ఉయ్యూరు శివకృష్ణ ఆధ్వర్యంలో, క్లస్టర్ 10 మొహమాటం రాధాకృష్ణ ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ స్వామి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు కొన్ని గ్రామాల్లో దొంగ ఓట్లను చేర్చడం జరుగుతుందన్నారు. కొత్తగా వచ్చిన ఓటర్ల లిస్టు బూత్ కన్వీనర్లు దగ్గర ఉంచుకుని ఓటర్ల పరిశీలన చేయాలన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్న పథకాల గురించి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ప్రజలకు వివరించాలన్నారు. జగన్మోహన్ రెడ్డి అక్రమాలు అన్యాయాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ క్లస్టర్ చాంపియన్ నక్క శ్రీనివాసరావు తెదేపా నాయకులు మల్లాది రామకృష్ణ ,దివి రాంబాబు, ఉప్పాల సాంబశివరావు, పి ట్టు శ్రీనివాస్ రెడ్డి,నాగల పున్నారావు,కందుల వెంకటేశ్వరరావు ,విసాంశెట్టి శ్రీనివాసరావు,దివి శ్రీనివాసరావు,వీరంకి వెంకట శివ పెద్దపల్లి లీల ,పెంద్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రిపబ్లిక్ డే దినోత్సవం వేడుకలు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించి అంబేద్కర్ చిత్రపటాని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దివి రాంబాబు నాగుల పున్నారావు కందుల వెంకటేశ్వరావు ఈ. దుర్గాప్రసాద్ ఉప్పాల సాంబశివరావు తాత సీతయ్య దివి శ్రీనివాసరావు నాగుల నరేంద్ర వి. శ్రీనివాసరావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన పరీక్షలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం పెస ర్లంక గ్రామంలో సహృదయ సేవా సంఘం ఆధ్వర్యంలో రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పెసర్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9,10 వ తరగతుల విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు, పెసర్లంక గ్రామ సర్పంచ్ వేముల పల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా జరిగింది. తదనంతరం పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వటం జరిగింది.ఈ పరీక్షల్లో ప్రథమ బహుమతి మోర్ల భవ్యశ్రీ,రెండవ బహుమతి త్రిపురనేని సుహిత, మూడో బహుమతి కీర్తి లు దక్కించుకు న్నారు.అనంతరం ప్రధానోపాధ్యాయులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమమును సృదయ సేవా సంఘం తరపున పచ్చిగళ్ళ వెంకటరత్నం.బి సుజాత పాల్గొన్నారు.

## సామజిక సేవలో అవార్డ్ అందుకున్న సయ్యద్ తాహెర్



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణానికి చెందిన అహ్మదీ య ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకులు సయ్యద్ తాహెర్ అహ్మద్ అత్యుత్తమ సేవా ప్రశంసా పత్రమును జిల్లా కేంద్రమైన బాపట్లలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా చేతుల మీదగా అందుకున్నారు. బాపట్ల జిల్లా లో నెహ్రు యువ కేంద్ర, గుంటూరు స్థానిక ప్రభుత్వ యంత్రాంగము సహకా రము తో యువతకు ఉచిత న్యాయ సేవా సదస్సు లు, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు లు, హెల్త్, ఐ క్యాంప్స్ నిర్వహణ వంటి కార్యక్రమ ములులో సహకారం, నిరుపేద యువతకు విద్య, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు అందించడం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించినందుకు అత్యుత్తమ సేవా ప్రశంసా పత్రమును అందుకున్నారు. ఈ సందర్భంగా సయ్యద్ తాహెర్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లా స్థాయి లో అత్యుత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని పొందడం ఆనంద ంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్ర మాలను నిర్వహిస్తామన్నారు. అహమ్మదీయ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా తాము చేసే సేవా కార్యక్రమాలకు పెద్ద మనసుతో చేయూత నిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సంద ర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారులకు పండ్లు పౌష్టికాహారం పంపిణీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలం, మోచర్ల గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కీర్తి శివకృష్ణ అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ సంఘటన జీర్ణించుకోలేని సహోద్యోగులు శివకృష్ణను స్మరించుకుంటూ ఉలవపాడు పరిధిలో ఉన్న కోటిరెడ్డి కుంట కాలనీలో పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న చిన్నారులకు పండ్లు, పౌష్టికాహారం శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోచర్ల గ్రామ సచివాలయం సిబ్బంది, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో కేంద్రంలోని బిజెపిని ఓడించడం ద్వారా మాత్రమే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని పలువురు వక్తలు అన్నారు. కేంద్రంలో రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి పాలనకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సం ఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారంబైక్,ట్రాక్టర్ ర్యాలీని జిల్లా కేంద్రమైన ఒంగోలులో నిర్వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ మతోన్మాద బిజెపి 9 సంవ త్సరాల పాలనలో దేశంలో రాజ్యాంగానికి పెనుముప్పు వాటిలిందన్నారు. లౌకికత్వానికి తూట్లు పొడిచింది అన్నారు. ప్రజా స్వేచ్ఛ స్వతంత్రాలను హరించి వేసింది అన్నారు. మోడీ షా లు దేశ ప్రజల కోసం కాకుండా కేవలం కొద్ది మంది కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తున్నారన్నారు. దేశ సంపదలో అంబానీ, అదాని వంటి కార్పొరేట్ల కు దోచిపెడుతున్నారన్నారు. దడాల సుబ్బారావు మాట్లాడుతూ మతోన్మాద బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా రిపబ్లిక్ డే నాడు దేశవ్యాప్తంగా 640 జిల్లాల కేంద్రాలలో నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బైక్, ట్రాక్టర్ ర్యాలీ ఒంగోలులోని మినీ స్టేడియం వద్ద నుండి ప్రారంభమై నెల్లూరు బస్టాండ్, కలెక్టరేట్, చర్చి సెంటర్,ట్రంక్ రోడ్, మస్తాన్ దర్గా, పాత కూరగాయల మార్కెట్ మీదుగా అద్దంకి బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, సిపిఎం రాష్ట్ర నాయకులు జాల అంజయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వడ్డే హనుమారెడ్డి, కే వీరారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పామిడి వెంకట్రావు, పెండ్యాల హనుమంతరావు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ కే మాబు, కంకణాల ఆంజనే యులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, పివిఆర్ చౌదరి, ఎస్ డి సర్దార్, సిఐటియు జిల్లా నాయకులు జి శ్రీనివాసులు, కాలం సుబ్బారావు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, ఓ పి డి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఆర్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయుష్మాన్ భారత్ అవార్డు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజేషన్ చేయడానికి ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయము విధితమే. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్య వివరాలను ఈ హెల్త్ రికార్డుగా ఎలక్ట్రానిక్ రూపంలో భద్రపరచడం జరుగుతున్నది. ప్రభుత్వ ఆసుపత్రులలో ఓపిల వద్ద రద్దీ తగ్గించడానికి స్కాన్ అండ్ షేర్ అనే పద్ధతి ద్వారా త్వరితగతిన ఓపి టికెట్లు ఎలక్ట్రానిక్ రూపంలో ఇచ్చే పద్ధతికి శ్రీకారం చుట్టారు. 2023వ సంవత్సరానికి జాతీయస్థాయిలో ఆయుష్మాన్ భారత్ పథక నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచినది. రాష్ట్రస్థాయిలో ఆయుష్మాన్ భారత్ పథక నిర్వహణకు గాను రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రభుత్వ ఆసుపత్రులకు అవార్డులు ప్రకటించడం జరిగినది. గిద్దలూరు పట్టణ కోటగడ్డ ప్రాథ మిక వైద్యశాలకి జిల్లాస్థాయిలో స్కాన్ అండ్ షేర్ ను సమర్థవంతంగా చేసినందుకు అవార్డును ప్రకటించడం జరిగినది. ఒంగోలులో జరిగిన జిల్లా స్థాయి రిపబ్లిక్ డే వేడు కలలో ఈ అవార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ షేక్ మహబూబ్ షరీఫ్ అందుకున్నారు.

# ప్రశంసా పత్రాలు అందుకున్న పలువురు అధికారులు





నగరం, మేజర్ న్యూస్ : 75వ గణతంత్ర దినోత్సవ వేడుక ల్లో భాగంగా నగరం మండలంలో ఉత్తమ సేవలందించిన రెవెన్యూ సిబ్బందిని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా అభినంది ంచి, ప్రశంసా పత్రాలు శుక్రవారం అందజేశారు. వీరిలో మం డల తహశీల్దారు ఎం. ప్రమీల, డిప్యూటీ తహశీల్దారు ఎం. శ్రీనివాసరావు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ టి. చంద్రశేఖర్, మండల డిప్యూటీ సర్వేయర్ ఎం. హర్షవర్ధన్, పెదపల్లి గ్రామ సర్వేయర్ ఎల్. భానుప్రసాద్‌లున్నారు. కాగా, నగరం ఎపిసిపిడిసిఎల్‌లో పనిచేస్తున్న జూనియర్ ఇంజనీరు పి. సాయిబాబు, లైన్ ఇన్‌స్పెక్టర్ వి. రామ్మోహనరావు, పెద్దవ రం లైన్‌మెన్ వి. నాగరాజులను ఉన్నతాధికారులు ఉత్తమ సేవలందించినందుకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

# పేద, మధ్యతరగతి కుటుంబాలకు రక్షణ నా కర్తవ్యం



రేపల్లె, మేజర్‌న్యూస్: జీవిత బీమా ద్వారా పేద మధ్యతరగతి కుటుంబాలలో వారి ఆర్థిక అభి వృద్ధికి ఎల్ఐసి ఎంతగానో తోడు ఉంటుందని సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ అవార్డు గ్రహీత వాగోలు బాబురావు అన్నారు.గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని శుక్రవారం మచిలీపట్నం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయంలో ఎల్ఐసి ఏజెంట్ గా బాబురావును సీనియర్ డివిజనల్ మేనేజర్ జి సుధాకర్ బాబు, మార్కెటింగ్ మేనేజర్ శివప్రసాద్ చేతుల మీదుగా అవార్డునందుకున్నారు.2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను రేపల్లె జీవిత బీమా కార్యాలయంలో ఒక కోటి 50 లక్షల ఇన్సూరెన్స్ భీమా పాలసీలను చేయించి ఆయా కుటుంబాలకు భీమా రక్షణ కల్పిస్తూ కుటుంబానికి ఒక వెలుగు. ఇన్సూరెన్స్ తోడు ఉంటుందని అవగాహన కల్పిస్తూ ప్రజా సేవలో ఉన్నందున ఆయన సేవలను గుర్తించి బాబురావుకు ఎల్ఐసి అవార్డు అందజేసి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా రేపల్లె బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావు, డెవలప్మెంట్ ఆఫీసర్ కే. సతీష్ బాబు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు,స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావు, రేపల్లె మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా,వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యాలయ సిబ్బంది జర్నలిస్టు మిత్రులు, ఎల్ఐసి ఏజెంట్లు బాబురావును అభినందించారు.

## కోనంకిలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే కోనంకి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75వ గనతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోనంకి సర్పంచ్ జొన్నలగడ్డ రేణుక దేవి, గురవయ్య హాజరయ్యారు. సర్పంచ్ రేణుక దేవి జెండా వందనము చేసి జనవరి 26 న గణతంత్ర దినోత్సవం ఎందుకు జరుపుకోవాలని పిల్లలకి ఉపన్యాసిం చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌యమ్ బాల ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్టూరులో గణతంత్ర దినోత్సవ వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: స్థానిక రాయల్ స్కూల్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సంస్థ సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ పేరం రవీంద్ర బా బు జండా వందనం చేశారు. ఈ కార్యక్ర మంలో సంస్థ ఇంచార్జి కే.మధుబాబు, సంస్థ ప్రధానో పాధ్యాయులు బాలసుబ్ర హ్మణ్యం, ప్రిన్సిపాల్ రాధిక, ఉపాధ్యా యనీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా కె.రామా నాయక్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ బాలికల పాఠశాల నందు వార్డెన్, ప్రిన్సి పాల్‌గా పనిచేస్తూ ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా గణతం త్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందు కున్నా కే.రామా నాయక్‌కు కుటుంబ సభ్యులు, స్నేహితులు సూర్య రిపోర్టర్ ఎం.నెమలిగుండం, రిపోర్టర్ నాయబ్ రసూల్, టీవీ రిపోర్టర్ అబ్దుల్ రహిమాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## డాక్టర్ మాధవీలత అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: విజయనగర్ కాలనీ వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమంలో డాక్టర్ నార్నే మాధవీలత (పశువైద్యురాలు) వారి కుమారుడు మద్దినేని అభిజిత్ సాయి పుట్టినరోజు సం దర్భంగా ఆశ్రమంలో వృద్ధులకు అన్న దానం చేశారు. ఆశ్రమ అధ్యక్షులు తన్నీరు శివరాజేష్ దాతలకు ధన్యవా దాలు తెలిపారు.

## టిడిపి కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయజెండా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఎగురవేశారు. అనంతరం పట్టణంలోని పెద్దబజారులోగల శ్రీ



పొట్టిశ్రీరాములు, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని, అలాగే దేశ సర్వతోముఖాభివృద్ధికోసం మేధావులు రాజ్యాంగాన్ని రచించి అమలులోకి తెచ్చారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుంటూ ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర గోచిపాతల మోషే, రాయపాటి శ్రీనివాసరావు, పొడపాటి మహేష్, షేక్ సలాం, ఘట్టమనేని వెంకటేశ్వర్లు, పాకల మాల్యాద్రి,



వడ్లమూడి చెంచునారాయణ, వలేటి వెంకటేశ్వర్లు, భాస్కర్, సుధాకర్, యర్రా ముసలయ్య, నవులూరి మాలకొండయ్య, జియావుద్దీన్, ముప్పవరపు వేణు, గుమ్మ శివ, మచ్చ మనోహర్, షేక్ కరీముల్లా, భాస్కరుని సుధాకర్, ముచ్చు లక్ష్మీరాజ్యం, ద్రాక్షాయని, మల్లవరపు సీత, మురారిశెట్టి వెంకటసుబ్బయ్య, కొత్త వెంకటేశ్వర్లు, మోదడుగు వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి రాజా, కోట కిషోర్ బాబు, సుబ్బరాయుడు, ఉమామహేశ్వరరావు కంకణాల వెంకటేశ్వర్లు, కనుమర్లపూడి అవినాష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే తో భేటీ అయిన టిడిపి పరిశీలకులు

కందుకూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా నెల్లూరు రూరల్ నియోజక వర్గం లో నిర్వహిస్తున్న రా కదలిరా సభకు సంబంధించి టిడిపి పరిశీలకులు , రాష్ట్ర అధికార ప్రతినిధి



షేక్ రఫీ, రాచమల్లు శ్రీనివాసులు రెడ్డి తదితరులు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో శుక్రవారం రాత్రి భేటీ అయ్యారు. సందర్భంగా వారు రా కదలిరా సభకు జరుగుతున్న ఏర్పాట్లపై సమీక్షించారు. ఇప్పటికే ఎస్‌విజిఎస్ కళాశాలలో చేసిన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## టిఆర్‌ఆర్‌లో రిపబ్లిక్ డే వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అందరూ రాజ్యాంగం నిర్దేశించిన అంశాలను తూచా తప్పకుండా పాటించాలని, వ్యక్తిగత జీవితంలో నిజాయితీగా వ్యవహరించడం ద్వారా దేశాభివృద్ధికి దోహదపడాలని కోరారు. విద్యార్థులకు సందేశం అందించిన అధ్యాపకులు,



రాజ్యాంగ లక్ష్యాలను, దేశ స్వాతంత్రం కోసం నాయకులు చేసిన కృషిని విద్యార్థిని విద్యార్థులు తెలియజేశారు. కళాశాల విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, మంచిగా చదువుకొని, కళాశాలకు తమ కుటుంబాలకు మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల విద్యార్థులు పెరేడ్ నిర్వహించారు.

# కన్నుల పండుగగా సాంబన్న జన్మదిన వేడుకలు

మార్టూరు, మేజర్‌న్యూస్: అభివృద్ధి ప్రదాత,ప్రజా విజేత తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవ వేడుకలు పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూరా కన్నుల పండుగగా సాగాయి. ఊరువాడ, పల్లె పల్లెలో అభిమాన నాయకుడు పుట్టినరోజును ఓ పండుగలా జరిపారు. పేదలకు వైద్య సేవలను చెరువ చేసి భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలు ప్రాణాల కాపాడేందుకు శిబిరాలు నిర్వహించి అభిమానులు రక్తదాన చేశారు. కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. సాంబన్న చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించి తమ అభిమానాన్ని చాటారు. ప్రజా సేవకుడు నిస్వార్థపరుడు ఏలూరి కలకాలం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ప్రజాజీవనంలో కొనసాగాలంటూ వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆశ్రమాలలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. ఆయా మండల పార్టీ కార్యాలయాలను బెలూన్లు, రంగురంగుల ఫ్లెక్సీలతో ముస్తాబు చేసి పసుపు తోరణాలతో సుందరంగా తీర్చిదిద్దారు. దీంతో ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ కార్యాలయాల్లో నూతన శోభ సంతరించుకుంది. అభిమానులు కార్యకర్తలు నాయకుల సందడితో నూతన ఉత్తేజ వెల్లి విరిసింది. యువత జయహో సాంబన్న జయ జయహో సాంబన్న అంటూ... నినాదాలతో హోరెత్తించారు.



**మార్టూరులో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ**

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం**

**వలపర్లలో ఉచిత మెగా వైద్య శిబిరం - పర్చూరులో కేక్ కటింగ్ అన్నదానం**

**నాగులపాలెంలో ఏలూరి చిత్రపటానికి పాలాభిషేకం**

**ఇంకొల్లులో ఘనంగా వేడుకలు - పసుపుమయంగా పార్టీ కార్యాలయాలు**

**యద్దనపూడి, చిన్నగంజాం కారంచేడు మండలాల్లో అంబరాన్నంటిన సంబురాలు**



### మెగా ఉచిత కంటి వైద్య శిబిరం....

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని క్యాంప్ కార్యాలయంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరానికి 480 మంది హాజరు కాగా 290 నిర్వహించేందుకు వైద్యులు రిఫర్ చేశారు. శిబిరానికి వచ్చిన వారికి ప్రత్యేక



కౌంటర్లు ఏర్పాటు చేసి బిపి రక్త పరీక్షలు నిర్వహించి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. క్యాంపుకు హాజరైన ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

### మార్టూరులో భారీ ర్యాలీ, రక్తదాన శిబిరం...

మార్టూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నగరంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తొలత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే ఏలూరిపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం భారీ ర్యాలీ మార్టూరులో ప్రదర్శన నిర్వహించారు. జై చంద్రబాబు జై జై చంద్రబాబు...జై ఏలూరి... జై జై ఏలూరి... అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు.

### పర్చూరులో ఘనంగా వేడుకలు...

పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే విభిన్న ప్రతిభావంతుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ర్యాలీ నిర్వహించారు.

### నాగులపాలెంలో పాలాభిషేకం...

నాగులపాలెం మాదిగ పల్లెలో ఎమ్మెల్యే ఏలూరి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కాలనీ వద్ద బెలూన్లతో ప్రధాన ద్వారం ఏర్పాటు చేశారు. రంగు రంగుల ఫ్లెక్సీలతో సుందరంగా తీర్చిదిద్దారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. నూతలపాడు వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

### వలపర్లలో భారీ వైద్య శిబిరం...

వలపర్ల గ్రామంలో కొమ్మి ఫౌండేషన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. బిపి, షుగర్, రక్త పరీక్షలు,గుండె పరీక్షలు, గ్యాస్ట్రోఎంట్రాలజీ, ఊపిరితిత్తులు, తో పాటు వివిధ రకాల వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. తెలుగు యువత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని భారీ ఏర్పాట్లు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి లడ్డూలు పంచిపెట్టారు.

### ఇంకొల్లు మండల వ్యాప్తంగా సాంబన్న వేడుకలు...

ఇంకొల్లు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సాంబన్న జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

### కారంచేడు పార్టీ కార్యాలయంలో, వృద్ధాశ్రమంలో వేడుకలు...

కారంచేడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అభిమాన నాయకుడు ఏలూరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీటు పంచిపెట్టారు. తెలుగు మహిళ ఆధ్వర్యంలో కారంచేడు విశ్వామిత్ర వృద్ధ శరణాలయంలో పండ్లు పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్నగంజాం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జై ఏలూరి జై జై ఎలూరి అంటూ నినాదాలు చేస్తూ నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దీవెనలు అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే యద్దనపూడి కారంచేడు ఇంకొల్లు మండలాల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సాంబన్న జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. వృద్ధులు ఏలూరి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలంటూ ఆశీస్సులు అందించారు. విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న సాంబన్న ప్రజా విజేతగా నిలిచారని మళ్లీ అఖండ మెజారిటీతో విజయం సాధించి పర్చూరు నియోజకవర్గాన్ని ప్రగతి బాటలో అగ్రగా నిలపాలని



ఆకాంక్షించారు.

### బాపట్ల పార్లమెంట్ కార్యాలయంలో వేడుకలు...



బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ఏలూరికి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను రాష్ట్రానికే ఒక దిక్సూచి కొనసాగిస్తూ అందరి అభిమానాన్ని, అధినేత చంద్రబాబు ప్రశంసలందుకుంటూ విజేతగా నిలుస్తున్నారని కొనియాడారు.







# ప్రకాశాన్ని ప్రగతి పదంలో నడిపించుకుందాం

**సమిష్టిగా జిల్లాను అభివృద్ధి చేసుకుందాం - అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**పోలీస్ పెరేడ్ మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**పోలీస్, ఎన్‌సీసీ దళాలచే గౌరవ వందనం స్వీకరణ**

**ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు, అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**ఆకట్టుకున్న స్టాల్స్, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు జరుగుచున్న వని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు ఏ.ఎస్. దినేష్ కుమార్ జాతీయ పతాకావిష్కరణ గావించి, జిల్లా ఎస్.పి మలికా గర్గ్‌తో కలసి పోలీసు, ఎన్ సి.సి దళాలచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, జిల్లా ప్రజలందరికీ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రగతిపై ప్రసంగిస్తూ, జిల్లాలోని 719 గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా పారదర్శకతతో కూడిన సుపరిపాలన అందించడం జరుగుచున్నదన్నారు. జిల్లా స్థాయి స్పందన కార్యక్రమంతో పాటు, నియోజక, మండల స్థాయిలో స్పందన కార్యక్రమాలను నిర్వహిస్తూ వివిధ సమస్యలపై ప్రజల నుండి అందిన విన్నతులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆ రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, అందులో భాగంగా జిల్లాలో 4,47,300 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించుటకు 15.25 లక్ష మంది ప్రజలకు త్రాగు నీటిని సరఫరా చేయుటకు 8,044 కోట్ల రూపాయల అంచనాతో వెలోగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టగా, ఇప్పటి వరకు 5,974 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని జిల్లాలో 616 రైతు భరోసా కేంద్రాలకు గాను 611 రైతు భరోసా కేంద్రాల పరిధిలో కష్టం హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి 21 కోట్ల రూపాయల రాయితీతో 57 కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను సరఫరా చేయడం జరిగింద న్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా- పిఎం కిసాన్ పథకం కింద 2,84,113 మంది రైతుల ఖాతాల్లో 213 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో 1,72,852 వ్యవసాయ కనెక్షన్లుకు 537 వ్యవసాయ ఫీడర్ల ద్వారా పగటిపూట 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొత్తపట్నం మండలం సముద్ర తీరాన 392 కోట్ల రూపాయలతో 35 ఎకరాలలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ పూర్తి అయిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమగునని కలెక్టర్ తెలిపారు. నవరత్నాలు - పెదలందరికి ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఇల్లు లేని 1,25,922 మంది నిరుపేదలకు 2,580 ఎకరాలలో ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి నిర్ణయించగా, ఇందులో 84,873 మందికి పట్టాలు ఇవ్వడం పూర్తి అయిందని, మిగిలినవి పురోగతిలో వున్నవని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్దేశించి గృహాల నిర్మాణాలు పూర్తి చేయగా, ఈ జనవరి నెలాఖరు వరకు మరో 18,300 గృహాలు పూర్తిచేయుటకు పనులు జరుగుచున్నవని కలెక్టర్ తెలిపారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపించడా నికి అందరూ తమ వంతు సహకారాని అందించాలని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరడం జరిగింది.

**ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు....**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మెప్మా, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ మరియు ఎపిఎంఐపి, గృహనిర్మాణశాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, రవాణా శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, విద్యా శాఖ, సమగ్ర శిక్ష, వైద్య, ఆరోగ్య శాఖ, ఒంగోలు నగర పాలక సంస్థ, ఆయా శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించిన శకటాల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేడుకలకు విచ్చేసిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు ప్రభుత్వ శకటాల ప్రదర్శనను ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ శకటాల ప్రదర్శనకు గాను వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, ఎపిఎంఐపీ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శకటానికి మొదటి బహుమతి, గృహ నిర్మాణశాఖ శకటానికి రెండవ బహుమతి, వైద్య ఆరోగ్య శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించగా, మెమోంటోలను అందచేశారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు....**

సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని డ్రీమ్స్ ఉన్నత పాఠశాల, డిడి ట్రైబల్ వెల్ఫేర్, ఆపెక్స్ ఉన్నత పాఠశాల, బండ్లమిట్ట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సూర్య విద్యా నికేతన్ పాఠశాల, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ విద్యార్థిని, విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు గాను డ్రీమ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శనకు మొదటి బహుమతి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులు ప్రదర్శించిన చెంచు డాన్స్‌కు రెండవ బహుమతి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులు ప్రదర్శించిన సుఘాలి డాన్స్‌కు తృతీయ బహుమతి లభించగా, సంబందిత విద్యార్థులకు, స్కూల్ యాజమాన్యానికి జిల్లా కలెక్టర్ దినేష్ కూమర్ మెమోంటోలను అందచేశారు.

**ఆకట్టుకున్న స్టాల్స్...**

గణతంత్ర దినోత్సవ వేడుకలను సందర్భంగా మెప్మా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జల వనరులు, అటవీ శాఖ, జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థ, లీగల్ మెట్రాలజి, విద్యా శాఖ, ఆర్.డబ్ల్యూ.ఎస్., ప్రణాళిక శాఖ, పరిశ్రమలు, మత్స్య శాఖ, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ, ఒంగోలు నగర పాలక సంస్థ తదితర శాఖలు ఆయా శాఖలు అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనుల పై ఏర్పాటుచేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన ప్రజలు, విద్యార్థులు స్టాల్స్ ను ఆసక్తిగా తిలకించడం జరిగింది. విద్యా శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ కు మొదటి బహుమతి లభించగా, అటవీ శాఖ ఏర్పాటుచేసిన స్టాల్ కు రెండవ బహుమతి, జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థ ఏర్పాటుచేసిన స్టాల్‌కు తృతీయ బహుమతి లభించగా, సంబందిత అధికారులకు జిల్లా కలెక్టర్ దినేష్ కూమర్ మెమోంటోలను అందచేశారు.

**ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు...**

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసి తమ విధుల పట్ల ఉత్తమ సేవలందించిన 539 మంది ఉద్యోగస్తులకు జిల్లా కలెక్టర్ దినేష్ కూమర్ ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, శాసన మండలి సభ్యులు పోతుల సునీత, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, ఎస్.పి. మలికా గార్గ్, జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత, ఒంగోలు ఆర్డీఓ విశ్వేశ్వర రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సందడిగా 'ఎట్ హోం'

**అధికారులను అప్యాయంగా పకలరించిన కలెక్టర్ దినేష్ కుమార్**

**హిందీ పాట పాడి ఉత్సాహ పరిచిన ఎంపి మాగుంట**

ఒంగోలు, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా తన క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ శుక్రవారం సాయంత్రం నిర్వహించిన 'ఎట్ హెూం' కార్యక్రమం సందడిగా సాగింది. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎస్పీ మలికా గర్గ్, జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, డిఆర్ఓ ఆర్. శ్రీలత , మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఒంగోలు ఆర్డిఓ విశ్వేశ్వరరావు, కనిగిరి ఆర్డిఓ జాన్ ఇర్విన్, పలువురు డీ.ఎస్.పీ.లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు పోస్టల్, టెలిఫోన్, రైల్వే వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థల అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి అధికారిని కలెక్టర్ స్వయంగా పలకరించి ఆహ్వానించారు. వీరి కోసం వివిధ రకాల అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంగీత కచేరి, సాంస్కృతిక కార్యక్రమాలు అధికారులను అలరించాయి. ఎం.పీ. మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేక హిందీ పాట పాడి ఉత్సాహపరిచారు. విధుల నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా గడిపారు. వచ్చే మూడు నెలలు మరింత ఉత్సాహంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియలో సమర్థంగా పనిచేయాలని అధికారులకు ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం సంగీత కచేరి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని కలెక్టర్ సన్మానించారు.




# డిపిఆర్వోగా రమేష్ బాధ్యతలు స్వీకరణ

**జిల్లా కలెక్టర్‌ను కలిసి పుష్ప గుచ్ఛం అందజేత**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా పౌర సంబంధాల అధికారి (డీ.పీ.ఆర్.ఓ)గా ఏ.రమేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. నెల్లూరులో డివిజనల్ పౌరసంబంధాల అధికారిగా ఇప్పటి వరకూ బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన ఉద్యోగోన్నతి పొంది డీ.పీ.ఆర్.ఓ.గా ఒంగోలు వచ్చారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

సమాచార పౌర సంబంధాల శాఖలో 32 ఏళ్లుగా వివిధ హెూదాలలో పనిచేస్తూ జిల్లా అధికారి స్థాయికి ఎదిగిన రమేష్‌ను కార్యాలయ సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ కలిసిన వారిలో డీ.ఐ.పీ.ఆర్.ఓ కే. గ్రేస్ లినోరా, డివిజనల్ పీ.ఆర్.ఓ దుర్గా ప్రసాదరావు ఉన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్ గా అవార్డ్ అందుకొన్న మురళి



కర్లపాలెం, మేజర్‌న్యూస్.ఉపాధి హామీ పథకంలో జిల్లా ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్ అవార్డును జిల్లా కలెక్టర్ రంజిత్ బాష చేతుల మీదగా కర్లపాలెం సి. ఓ. మురళి అందుకున్నారు.ఈ సందర్భంగా డిపిఓ ,ఎంపీడిఓ దాసరి రాంబాబు, ఎంపీపీ యారం వనజ ,నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు ,ఈ ఓ ఆర్ డి ఏలీషాబాబు, సూపర్టెండెంట్ షేక్ ఫైజుద్దీన్ ,శ్రీనివాసరావు, జమాయమ్మ,పరమేశ్వరావు ,మండల పరిషత్ సిబ్బంది పలువురు అభినందించిన వారిలో ఉన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలో ఎక్కువ మంది ఖాతాదారులు కలిగి మెరుగైన సేవలు అందిస్తున్నది ఒక్క యూనియన్ బాంక్ మాత్రమేనని యూనియన్ బాంక్ జోనల్ హెడ్ ఎం.రవీంద్ర బాబు అన్నారు.కర్లపాలెం లంక ఛానెల్ సమీపంలో తమ సేవలు అందించేందుకు నూతన బిల్డింగ్ కు ఐలాండ్ సెంటర్ నుంచి బ్రాంచినీ మార్చారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న జోనల్ హెడ్ ఎమ్.రవీంద్ర బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ హెడ్ డి శంకర రావు,బ్రాంచ్ మేనేజర్ శైలేష్ భగత్, ఎమ్ ఎమ్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ విస్తీర్ణ అధికారిగా ప్రశంస పత్రమును అందుకున్న సుదర్శన్ రావు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని వ్యవసాయ శాఖలో విస్తరణ అధికారిగా పనిచేస్తున్న సిహెచ్ సుదర్శన్ రావుకు 75వ గణతంత్ర దినోత్సవ పురస్కరిం చుకొని జిల్లాస్థాయిలో విధి నిర్వహణలో చేసిన ఉత్తమ సేవలకు గాను గుర్తింపుగా బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా ప్రశంస పత్రమును అందుకున్నారు.

## అధికారులకు ఉత్తమ ప్రశంస పురస్కారాలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రకటించిన ఉత్తమ ప్రశంస పురస్కారాల్లో భాగంగా పిట్టలవానిపాలెం మండలంలో ఉత్తమ సేవలు అందిస్తూ ప్రతిభ కనబరిచిన పలువురు మండల అధికారులకు ఉత్తమ ప్రశంస పురస్కారాలు లభించాయి.ఈ మేరకు శుక్రవారం బాపట్ల జిల్లాలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష చేతుల మీదుగా ఎంపీడీవో శేషమంబ, ఈఓపీఆర్డీ పద్మజ, తహశీల్దార్ కవిత, ఏపీఓ సుభాషిని, ఉత్తమ ప్రశంస పురస్కారం పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా వారిని మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఇలాంటి అవార్డులను మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు.

# బాబు షూరిటీ భవిషత్తు గ్యారెంటీలో కందుల విగ్నేష్ రెడ్డి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిషత్తు గ్యారెంటీ కార్యక్ర మంలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కుమారుడు కందుల విగ్నేష్ రెడ్డి కార్యక్రమం నిర్వహించారు. మహిళలు హరతులతో ఘనస్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు



మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, వాణిజ్యవిభాగ కార్యదర్శి పుచ్చనూతల గోపినాధ్ చౌదరి, ఒంగోలు పార్లమెంటరీ విభాగం ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య గౌడు, తర్లుపాడు మండల యూత్ అధ్యక్షులు మేకల వెంకట్ యాదవ్, మాజీ ఎంపీపీ పులి వేముల ఏసుదాసు, చెన్నారెడ్డి పల్లె గ్రామ తెలుగుదేశం నాయకులు అరికట్ల వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, తర్లుపాడు మండల సీనియర్ నాయకులు ఈర్ల వెంకటయ్య, తిమోతి, టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుజ్జిపూశాల నరసింహ, తర్లుపాడు మండల ఐటీడీపీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాగుంట, బాలినేనిని కలిసిన మండల వైకాపా నాయకులు



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని శుక్రవారం మండల వైకాపా మాజీ అధ్యక్షులు సుధానగుంట శ్రీహరి రావు ఆధ్వర్యంలో మండల వైకాపా నాయకులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా టంగుటూరు మండలంలోని వైకాపా పార్టీ పరిస్థితులపై చర్చించారు. మండలంలో అన్ని గ్రామాల నాయకులు కలిసి పని చేస్తే కొండేపి వైకాపా అభ్యర్థి మంత్రి సురేష్ గెలవడం ఖాయం అని నాయకులు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ విజయం కోసం పనిచేసి కొండపి సీటును జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సోమేపల్లి మురళీకృష్ణ, నిడమునూరు రమణారెడ్డి, పులిచెర్ల కోటయ్య, కొండయ్య, నజీర్, పలువురు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో దర్శి జనసేన పార్టీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దర్శి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బొటుకు రమేష్ గరికపాటి వెంకట్ సోదరుడు గరికపాటి గోపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణ మహోత్సవం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి రామనామ క్షేత్రంలో 73వ శ్రీరామ నామస్మరణ కోటి మహోత్సవాలు శుక్రవారం నాటికి రెండవ రోజు చేరాయి.తెల్లవారుజామున నాలుగు గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, భగవద్గీత పారాయణ,అనంతరం స్వామి వారి నగర ఉత్సవం జరిగింది.శ్రీ బాలా త్రిపుర సుందరి మహిళా సమాజం ఆర్గనైజర్ అల్లం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీరామ స్తోత్రములు, మహత్యము,పారాయణం వివరణ జరిగింది.మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అత్యంత కన్నుల పండువ గజరిపారు.కళ్యాణ పూజలో పసుపులేటి పిచ్చియ్య-లక్ష్మీ జయప్రద దంపతులు పాల్గొనగా, దివి శేషుబాబు పూజలు జరిపించారు.అనంతరం గాన కోకిల బిరుదాంకితురాలు ఎస్ భారతి భాగవతారిణి చే హరికథ గానం జరిగింది.సాయంత్రం ఐదు గంటలకు జై మార్కండేయ భజన సమాజం ఆర్గనైజర్ వంగర వీరాంజనేయులు ఆధ్వర్యంలో భజన కాలక్షేపం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీ నటరాజ నృత్య కళానికేతన్(తెనాలి) ఆర్గనైజర్ నిర్మల రమేష్ ఆధ్వర్యంలో భరతనాట్యంజరిగింది.ఈ కార్యక్రమాలను కమిటీ అధ్యక్షులు కొన్నిపాటి భాస్కరరావు, కాగితఆంజనేయులు,తిరువీధుల దేవాజి,కొన్నిపాటి సత్యనారాయణ, వంగర నాగేశ్వరరావు సిద్ధాంతి తదితర కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## మోటర్ వర్కర్స్ యూనియన్ సమస్యలు పరిష్కరిస్తా



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మోటార్ వర్కర్స్ యూనియన్ సమస్యలను పరిష్కరిస్తే అందుకు కృషి చేస్తానని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు అన్నారు శుక్రవారం స్థానిక ఫారెస్ట్ నుంచి మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యులు శివ సదన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎరిక్షన్ బాబుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ఇల్లు లేని వారికి ఇళ్ల పట్టాలి ఇప్పించి గృహాలను సైతం నిర్మిస్తామని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వంలో ఇల్లు లేని వారికి ఎలాంటి పట్టాలు గాని గృహాలు గాని మంజూరు చేయలేదు కనుక మన ప్రభుత్వం రాగానే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తానని ఆయన తెలిపారు. యూనియన్ తమ సమస్యలను ఎరిక్షన్ బాబుకు యూనియన్ సభ్యులు విన్నవించుకున్నారు. తాను ఎమ్మెల్యే అవ్వగానే మోటారు వర్కర్స్ యూనియన్ సభ్యుల సమస్యలు పరిష్కరిస్తానని ఎరిక్షన్ బాబు తెలిపారు. మంచి గృహాలు నిర్మించి డ్రైవర్స్ కాలనీ నిర్మిస్తానని ఎరిక్షన్ బాబు హామి ఇచ్చారన్నారు. యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, మాజీ కన్వీనర్ అంబటి వీరారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డ శేషాద్రి, వి.కాశయ్య, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, ఈదర మల్లయ్య, టిడిపి కార్యకర్తలు, అభిమానులు, దోర్నాల మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ హర్షద్, వైస్ ప్రెసిడెంట్ షేక్ రసూల్, సెక్రెటరీ కేవీ నాయుడు, చిన్న పండు, ట్రెజరర్ సలాయుద్దిన్, సభ్యులు ఎస్కే మస్తాన్, విష్ణు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 28న టీడీపీ బిసి సమావేశం

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఈ నెల 28 ఆదివారం సాయంత్రం 4గంటలకు దర్శి టిడిపి కార్యాలయం నందు జయహొ బిసి సదస్సు కార్యక్రమం జరుగుతుం దని దర్శి టౌన్ అధ్యక్షులు యాదగిరి వా సు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పాల్గొంటారని తెలిపారు. దర్శి టౌన్‌లోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీల్లో ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, బీసీ నేతలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా వాసు కోరారు.

## కె.వి.నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలలో జెండా ఆవిష్కరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండాను కదిరి పార్థసారథి, పలువురు కలిసి అవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పార్థసారథి, పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం ఫలితంగా స్వాతంత్ర్యం సాధించి నేడు మనదేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది ప్రపంచానికి ఆదర్శంగా నిలిచినట్లు మహనీయుల పోరాట ఫలితంగా సామాన్యులు ఉన్నతరంగాల్లో రాణించి దేశానికి అవసరమైన అన్నివనరులను సమకూర్చుకుని స్వతంత్రంగా దేశప్రజలు ఉండగలిగి సమాజానికి ఉపయోగ పడుతున్నారని విద్యతోనే సమాజం అభివృద్ధి అని భావించి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అన్నివసతులు కల్పిస్తున్నారని విద్యార్థులు మంచి భవిష్యత్తుతో రాణించాలని అన్నారు. ఈసందర్భగా ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, ప్రధానోపాధ్యాయుడు తిరపతయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, పియంసి ఛైర్మన్ మాధవరావు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోర్టు ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవ వేడుకను శుక్రవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం సుధా అధ్యక్షతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఎం సుధా మాట్లాడుతూ 1956 జనవరి 26వ తేదిన భారత రాజ్యాంగాన్ని అమల్లోకి రావడంతో భారత దేశం సర్వసత్తాక సామ్యవాద ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా అవతరించిన రోజున గణతంత్ర దినోత్సవ వేడుక జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె రేఖ, రెండవ తరగతి మెజిస్ట్రేట్ నరహరి శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు పిజె సాయిబాబు, కె రవికుమార్, బి హేమంత్‌కుమార్, ఎ పుల్లయ్య, ఎ సత్యనారాయణ, సిహెచ్ మస్తాన్‌రావు, పిఎంఎల్‌బి ప్రసాద్, టి శారద, పద్మిని, హ్యాని గ్రేస్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



## కళ్యాణ బ్రహ్మోత్సవంలో కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు శ్రీభద్రావతి అమ్మవారి సమేత శ్రీభావనారుషి స్వామివార్ల కళ్యాణ బ్రహ్మోత్సవంలో పాల్గొన్నారు. స్థానిక సంతబజారులోని బ్రహ్మగారి చెట్టు వద్ద శుక్రవారం నిర్వహించిన శ్రీభద్రావతి అమ్మవారి సమేత శ్రీభావనారుషి స్వామివార్ల కళబ్యాణ బ్రహ్మోత్సవానికి కరణం వెంకటేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదపండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, దాసరి రామకృష్ణ, దాసరి శారద, ప్రసాద్, పల్లెల వెంకటేశ్వరరావు, చిలుకోటి శ్రీనివాసరావు, వెంగల సాంబశివరావు, అవ్వారు పోలయ్య, గంజి శ్రీనివాసరావు, చిలుకోటి రమేష్, మునగపాటి వెంకటేశ్వర్లు, గోలి ప్రసాద్, అవ్వారు దుర్గాప్రసాద్, జంగిలి భాస్కర్, గోలి సత్యనారాయణ, పంచుమర్తి శ్రీనివాసరావు, అక్కల కోటేశ్వరరావు, తుమ్మలచెర్ల సురేష్, గోలి గంగాధర్, ఎండోమెంట్ ఆఫీసర్ జివిఎల్ కుమార్ కమిటీ సభ్యులున్నారు.



## నేడు చీమకుర్తి మున్సిపల్ కార్యాలయం ప్రారంభం

**– హాజరుకానున్న మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని, రాష్ట్ర మంత్రులు నాగార్జున, సురేష్, జెడ్పీ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదురెడ్డి**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మున్సిపల్ నూతన భవన కార్యాలయం 27వ తేది శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభించటం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిలుగా మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి హాజరుకానున్నారని, కావున కార్యక్రమానికి చీమకుర్తి మండల వైఎస్సార్‌పార్టీ ముఖ్యనాయకులు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు జెసిఎస్ కన్వీనర్, మున్సిపల్ ఛైర్మను, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షను సభ్యులు, వైఎస్సార్‌పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, పిఎసిఎస్ త్రిమెన్ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వైఎస్సార్‌పార్టీ శ్రేణులు భారీగా హాజరై విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా కోరారు.



## ఉత్తమ అవార్డు అందుకున్న హౌసింగ్ ఏఇ వెంకటరెడ్డి

పొదిలి,మేజర్‌న్యూస్: హౌసింగ్ ఏఇ గుంటక వెంకటరెడ్డి ఉత్తమ సేవా అవార్డుకు ఎంపికమ్యారు. శుక్రవారం ఒంగోలు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో హౌసింగ్ ఏఇ గుంటక వెంకటరెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు,ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ అవార్డును అందుకున్న హౌసింగ్ ఏఇని మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.



## చీమకుర్తి మున్సిపల్ కమిషనర్‌గా ఈశ్వర్‌రాజు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఎన్.ఈశ్వర్‌రాజు నియమితులయ్యారు. ఈయన నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ నుండి బదలీపై చీమకుర్తి మున్సిపల్ కమిషనర్‌గా వచ్చారు. ప్రస్తుతం పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్‌గా బదలీ అయ్యారు.

## ఘనంగా మండలంలో గణతంత్ర వేడుకలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: 75 గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎన్.వాసు జాతీయ జెండా ఆవిష్కరించారు ఎంఈఓ ఆఫీస్‌లో జాతీయ జెండాను ఎంఈఓ దాస్ ప్రసాద్ ఎగరవేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఆయా శాఖ అధికారులు జాతీయ జెండాను ఎగరేశారు. మొగులూరు, వెలిగండ్ల, రాళ్లపల్లి, నాగులవరం, గుడిపాటిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గణతంత్ర దినోత్సవం ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమణ మహాలక్ష్మి వైసీపీ నాయకులు తిరుపతిరెడ్డి, నాగు యాదవ్, దేవా తదితరులు పాల్గొన్నారు. కొట్టాలపల్లి గ్రామంలో ఆ గ్రామ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 55 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆ గ్రామ సర్పంచి రామన్ అంకమ్మ



సుమారు రూ.25వేలు విలువైన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. మండల పరిధిలోని కంకణంపాడు, కమలాపురం ఆదినారాయణ కుమారుడు ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

గిద్దలూరు, మేజర్‌న్యూస్: వికసిత్ భారత్ సంకల్పం యాత్ర సంద ర్భంగా గిద్దలూరు మండలంలోని పాతాళ నాగేశ్వర స్వామి దేవాలయం దగ్గర వికసిప్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల కిసాన్ మోర్చా ఇన్చార్జి పిడతల రమేష్ రెడ్డి, రాచర్ల మండలం బిజెపి ఇన్చార్జ్ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టెమల్ల పుల్లయ్య, జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా పాల్గొనడం జరిగింది.



## నూతన సెబ్ సిఐగా కొండారెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల నూతన సెబ్ సిఐగా ఎస్.కొండారెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో సెబ్ సీఐ విధులు నిర్వహిస్తున్న అరుణకుమారి తిరుపతి జిల్లా నాయుడుపేటకు బదిలీ అయ్యారు. గిద్దలూరు సర్కిల్ పరిధిలోని కొమరోలు, రాచర్ల, గిద్దలూరు పరిసర ప్రాంతాలలో ఎవరైనా అక్రమ మద్యం తరలించిన అక్రమంగా మద్యం అమ్మిన లేదా నాటు సారా తయారు చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే 9440902507 నెంబర్ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సెబ్ సీఐ కొండారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## కొండికందుకూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండికందుకూరు గ్రామంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసచివాలయం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు కొండి కందుకూరు గ్రామ సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య పాల్గొని జాతీయ జెండాకు వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అమలు పరచిన రోజున గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించుకుంటున్నామని వివరించారు. ఎందరో మేధావుల కృషి ఫలితంగా ప్రపంచంలోనే మనదేశంలో అతిపెద్ద రాజ్యాంగం రూపొందించుకున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, గ్రామ సచివాలయ కార్యదర్శి రాంబాబు, ఏఎన్ఎం సుమాంజలి, సచివాలయం సిబ్బంది ,వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బీసీ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

కందుకూరు, మేజర్‌న్యూస్: మార్కాపురంలో ఈనెల 28వ తేదీ జరుగు బీసీ ఉద్యోగ ఉపాధ్యాయుల మహాసభను జయప్రదం చేయవలసిందిగా బీసీ కన్వీనర్ మాదాసు రంగనా యకులు కోరారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం కందు కూరు అంబేద్కర్ సెంటర్లో మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం రంగనా యకులు మాట్లాడుతూ బీసీలు సామాజిక సమానత్వం రాజకీయ సమానత్వం సాంస్కృతిక సమానత్వాన్ని సాధించాలంటే రాజ్యాధికారం అంతిమ లక్ష్యంగా పనిచేయాలని అందుకొరకు బీసీ ఐక్యవేదికను ఏర్పాటు చేయడమే ఈ మహాసభ ఉద్దేశ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిటిఏ నాయకులు మోహన్ రావు, సుబ్రహ్మణ్యం ,కరేటి వెంకటేశ్వర్లు, ఏఏడి అసోసియేషన్ నాయకులు రామారావు, పాలేటి కోటేశ్వరరావు,చిరంజీవి, బుద్దిస్ట్ అసోసియేషన్ నుంచి హరి ప్రసాదు, కిషోర్,అయ్యన్న పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పొదిలి,మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సిహెచ్ అశోక్‌కుమార్‌రెడ్డి,ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో





శ్రీకృష్ణ,మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో షేక్ జైనులాబ్దిన్, నగర పంచాయతీ కార్యాలయంలో కమీషనర్ డానియల్ జోసఫ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకట సైదులు,సెబ్ కార్యాలయంలో సిఐ ఈశ్వరరావు, ఎస్ఐ డాకా శ్రీకాంత్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూస్ కార్యాలయంలో ఏఇ శ్రీకాంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ కార్యా లయంలో ఏఇ షేక్ మస్తాన్‌వలి,మానవత స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో మువ్వల పార్ధసారధి,ఎస్వీకేపి డిగ్రీ కళాశాలలో జిసి సుబ్బారావు,బెల్లంకొండ కళాశాలలో బెల్లంకొండ శ్రీనివాస్,బెల్లంకొండ విజయలక్ష్మి,కుంచేపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ,వరికుంట్ల అనిల్‌లు మువ్వెన్నల పతాకాలను ఆవిష్కరించి గౌరవ వందనం శ్వీకరించారు.



## ఉత్తమ వైద్యాధికారిణిగా షేక్ సుమయకు అవార్డ్ ప్రదానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సంజీవ రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌గా నిర్వహిస్తున్న సీనియర్ మెడికల్ ఆఫీసర్ షేక్ సుమయ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ప్రజలకు అనునిత్యం ఎల్లవేళలా మెరుగైన వైద్య సేవలు అందిస్తూ విధి నిర్వహణలో చేస్తున్న సేవలను జిల్లాలో ఉన్నతాధికారులు, ప్రభుత్వం గుర్తించి ఉత్తమ వైద్యాధికారినిగా ఒంగోలులో గణ తంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా డీఎంహెచ్వో రాజ్యలక్ష్మి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సంజీవ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తూ అనతి కాలంలోనే సీనియర్ మెడికల్ ఆఫీసర్‌గా పదోన్నతి పొంది ఆరోగ్యమే మహాభాగ్యం అనే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా అధికారుల సహకారంతో ప్రతి పేదవానికి భరోసా కల్పిస్తూ వారికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని, ఇటువంటి అవార్డులు పురస్కారాలు పదోన్నతులు రానున్న కాలంలో మరెన్నో పొందాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలు, వైద్య సిబ్బంది తెలిపారు.



## ప్రజాస్వామ్య విలువలు తెలుసుకోవాలి

చీరాల, మేజర్ న్యూస్: విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య విలువలను తెలుసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు బి సాల్మన్‌రాజు సూచించారు. గణతంత్ర దినోత్సవం సందర్భం గా శుక్రవారం స్థానిక పేరాల ఆంధ్ర రత్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నేతాజి సేవా సమితి ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించి, విద్యార్థు లకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహాత్మ గాంధీ క్లాత్ మార్కెట్ ప్రెసిడెంట్ వేముల చంద్రశేఖర్, న్యాయవాది కనపర్తి రామారావు, కె రాజేంద్రప్రసాద్, వై గాంధీ, పవని భానుచంద్రమూర్తి, పీఎస్‌వి ప్రసాద్, టి చంద్రశేఖర్ తదితరులున్నారు.



## ఎన్ఎస్ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ అగ్రికల్చరల్ మరియు హార్టికల్చర్ కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కే.రాహుల్ మెడికల్ ఆఫీసర్ ప్రకాశం డిస్ట్రిక్ట్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నాదెళ్ల చంద్రమౌళి, కళాశాల డీన్ డాక్టర్ ఆర్‌వీఎస్‌కే రెడ్డి, కళాశాల ఏవో ఎస్.బ్రహ్మ రెడ్డి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం విశిష్టతను దాని ప్రాముఖ్యతను గురించి స్పష్టంగా వివరించారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ విద్యార్థులు భవిష్యత్తులో మంచి సైంటిస్టులుగా వారు ఎంచుకున్న రంగాల్లో విజయాలు సాధించాలని దేశ భవిష్యత్తు కొరకు పాటుపడాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులకి నిర్వహించిన వివిధ పోటీలలో విద్యార్థులకు ప్రైస్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది.



## బదిలీపై వెళ్తున్న ఎస్సైకు సన్మానం

మార్కాపురం, మేజర్‌న్యూస్: నాలుగు నెలల పాటు మార్కాపురం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సమర్థ వంతంగా విధులు నిర్వర్తించి బాపట్ల జిల్లాకు బదిలీపై వెళుతున్న ఎస్సై కోటేశ్వరరావును సర్కిల్ కార్యాలయంలో సన్మానించిన శిక్షణ డిఎస్పీ షేక్ శహబాజ్, సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, ఎస్సైలు వెంకటేశ్వర నాయక్, సువర్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## వాసవి విద్యానికేతన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక వాసవి విద్యా నికేతన్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ కె.రంగయ్య, ఏవో రంజిత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం మండల విద్యాశాఖ అధికారి రాందాస్ నాయక్ పాల్గొని జండా వందన సమర్పణ చేసి ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని, ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేడు మనం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## గాంధీ పార్కులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా గల గాంధీ పార్కు నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్, శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్కులో గల గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి జండా వందనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలాల పుణ్యమే భారతదేశానికి స్వాతంత్రం చేకూరి ప్రతి ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోగలుగుతున్నామని అన్నారు. పట్టణంలోని ప్రజలకు దేశభక్తిపై అవగాహన కల్పించేందుకు ప్రతిరోజు గడియార స్తంభం నందు జాతీయగీతం వినిపించే విధంగా ఏర్పాటు చేశామని, ప్రతిరోజు జనగణమన కమిటీ సభ్యులు దేశాన్ని గౌరవిస్తూ సెల్యూట్ చేయడం ఎంతో ఆనందదాయకమని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అందరికీ అల్పాహార విందును అందించారు. ఈ కార్యక్రమంలో జనగణమన కమిటీ సభ్యులు, శ్రావణి హాస్పిటల్ సిబ్బంది, పట్టణంలోని పలువురు ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రకాశంలో నూతన బోధన ప్రణాళిక: రామయ్య





కందుకూరు, మేజర్‌న్యూస్: ఆధునిక నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు నూతన బోధనా ప్రణాళికను ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అకడమిక్ కమిటీ రూపొందించిందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వెల్లడించారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం కాలేజీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్.సి.సి. పైలట్ ప్రియంవద, శ్రీ లక్ష్మి లు ఆహ్వానం మేరకు జెండా వందనం స్వీకరించారు. అనంతరం రామయ్య మాట్లాడుతూ సాంకేతికంగా విద్యార్థుల్లో నైపుణ్యతను పెంచేందుకు టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్, అకడమిక్ ఇన్ చార్జ్ ఎస్.ఎన్ మీరావలి బృందం ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నారన్నారు. అకడ మిక్స్ తో పాటు ఇంటర్వ్యూలలో విద్యార్థులు సాంకేతికంగా బలోపేతం కావాలని ప్రణాళిక ప్రధాన లక్ష్యమన్నారు. కంప్యూటర్ సంబంధిత బ్రాంచిలలో సి, సి ప్లస్, ప్లస్, జావా, పైథాన్ తదితర లాంగ్వేజెస్ లలో విద్యార్థుల పటిష్టతకు హెచ్.ఓ.డి ఎం.ఎం.రాయుడు, సంజిధా, ఎస్.శ్రీనివాసులు, డాక్టర్ కే.సుబ్బారెడ్డి ల బృందం రూపకల్పన చేస్తుందన్నారు. అలాగే వివిధ బ్రాంచీల విద్యార్థులకు హెచ్.ఓ.డి డాక్టర్ రవి కుమార్,డాక్టర్ హనుమంతరావు,కే.శ్రీకాంత్, జి.సురేష్,షరీఫ్, రూప బృందం బేసిక్స్, ప్రిన్సిపల్స్ తో కూడిన అంశాలను ఆయా విద్యార్థులకు శిక్షణ ఇస్తారని రామయ్య వివరించారు. అటానమస్ సాధించిన సందర్భంగా స్వయం ప్రతిపత్తి తో ముందుకు సాగేందుకు ఆయా బ్రాంచీలకునుగుణంగా బోధనా సిబ్బందిని బృందాలుగా రూపొందించామన్నారు. పూర్వ ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ ప్రత్యేక అధికారి ఈదర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను సర్వీసులో ఉండగా ఇతర జిల్లాల్లో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ చర్చ ఆశ్చర్యపరిచేదన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ,ఫలితాలు, ప్లేస్ మేంట్స్ వివరాలు ప్రత్యక్షంగా చూచిన తర్వాత కరస్పాండెంట్ రామయ్య కృషి అనన్యమని ప్రశంసించారు. గ్రీనరీకి మారుపేరుగా ఉన్న కళాశాలను తాను మరింత పచ్చదనం చేసేందుకు సహకరిస్తానని అభయమిచ్చారు. రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల విద్యార్థులు ఈ కాలేజీలో ఉండటం విశేషంగా అభివర్ణించారు. జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా జరిగిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు రామయ్య, వెంకటేశ్వర్లు బహుమతులను అందజేశారు. కాలేజీ గ్రీనరీ కి సహకారం అందిస్తామన్న భరోసా కు కృతజ్ఞతగా ఎన్.సి.సి విద్యార్థులు, యాజమాన్యం వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ రవికుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సీఎం జగన్‌కు పాలాభిషేకం

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండో టన్నెల్ పనులు పూర్తవడంతో పాటు వృద్ధాప్య పెన్షన్ రూ.3 వేలకు పెంచినందుకు సీఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ మార్కాపురం పట్టణంలో అవ్వా.. తాతలతో కలిసి వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హర్షం వ్యక్తంచేస్తూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ చిత్ర పట్టానికి పాలాభిషేకం చేశారు. ఈ ప్రాజెక్టు వలన ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలతో పాటు నెల్లూరు, కడప జిల్లాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. సీఎం జగన్‌ను ఎన్నుకంటే సంక్షేమ పాలనకు తిరుగు ఉండదని తెలిపే అనేక ఘటనలు ఉంటే ప్రతిపక్షాలను ఎన్నుకొంటే కరువు ప్రజలకు కష్టాలు అని చెప్పడానికి గత పాలనే ఓ ఉదాహరణ అని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు.



## ఉత్తమ వీఆర్వోగా సుబ్బారామిరెడ్డికి అవార్డు ప్రదానం

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని వేములకోట సచివాలయంలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న చింతగుంట్ల సుబ్బరామిరెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ విఆర్ఓ అవార్డును అందుకున్నారు. జిల్లా కేంద్రం ఒంగోలులో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ విఆర్ఓ అవార్డును విఆర్ఓ సుబ్బారామిరెడ్డి అందుకున్నారు.



## భాష్యం స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని భాష్యం స్కూల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కె.వి.నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మార్కాపురం పట్టణ సీఐ ఏ.వెంకటేశ్వర్లు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారని వివిధ రాజ్యాంగాలను అధ్యయనం చేసి సమన్వయం కలిగినటువంటి నియమ నిబంధమైన రాజ్యాంగంను రూపొందించుకోవడం జరిగింది. కాబట్టి విద్యార్థులు తమ చదువుల్లోనూ పలువంశాల్లోనూ దిశా నిర్దేశం కలిగి ఉండాలని వివరించారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల వేషాధారణలో ప్రత్యక్ష ఆకర్షణంగా నిలిచారు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులు అలరించారు అనంతరం విద్యార్థులకు సీఐ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ ఎం.సుబ్బారెడ్డి, లిటిల్ ఛాంప్స్ ఇంచార్జ్ ఎన్.హేమ సుధా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 'బాలినేని' చేతుల మీదగా మద్దాళి కి అక్కినేని లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః రాష్ట్ర మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి చేతుల మీదగా చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావుకు అక్కినేని లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకున్నారు. అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో శతజయంతి ఉత్సవాల సందర్భంగా అక్కినేని నాగేశ్వరరావు విగ్రహావిష్కరణ మహోత్సవాలల్లో భాగంగా మద్దాళి మాధవరావుకు అక్కినేని లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి, అక్కినేని కళాపరిషత్ అధ్యక్షులు కళ్లగుంట కృష్ణయ్య, ఒంగోలు కార్పోరేషన్ మేయర్ గంగాడ సుజాత చేతుల మీదగా అవార్డుతో పాటు ఘనంగా సన్మానించారు. శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మద్దాళి మాధవరావు చీమకుర్తిలో గానగంధర్వుడు ఘంటసాల విగ్రహం ఏర్పాటు, త్వరలో స్వర్గీయ ఎస్పీ బాలు విగ్రహ ఏర్పాటుకు, శ్రీ అభయ సంగీత కళాశాల ఏర్పాటుకు, విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అక్కినేని లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు వచ్చిందని, ఈ అవార్డు బాధ్యతను మరింత పెంచిందని మద్దాళి మాధవరావు తెలియజేశారు . మద్దాళి మాధవరావుకు అవార్డు రావటం పట్ల పలు స్వచ్ఛంద సంస్థలు, కళాసంస్థలు, సాహిత్య సంస్థలు, పట్టణ ప్రముఖులు తదితరులు అభినందలు తెలియజేశారు.



## గ్రామపంచాయతీలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మార్టూరు, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతీ ఆవరణంలో మార్టూరు గ్రామపంచాయతీ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు నేతృత్వంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వక్ఫు బోర్డు సెక్రెటరీ గడ్డం మస్తాన్వలి, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భవన్‌లో గణతంత్ర వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని టిడిపి ఒంగోలు అసెంబ్లీ కార్యాలయం (ఎన్టీఆర్ భవన్)లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి స్వతంత్రం పొంది, 1950 జనవరి 26న రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మనం సార్వభౌమ, ప్రజాస్వామ్య మరియు గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోలేకపోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రమాదంలో పడుతుందనటానికి నేటి జగన్‌రెడ్డి ప్రభుత్వ పాలన నిదర్శనమన్నారు. వైసీపీ అధికార దుర్వినియోగంతో రాజ్యాంగాన్ని ధ్వంసం చేసింది. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో అవినీతి పాలనను అంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణ ఒలంపియాడ్ స్కూల్లో గణతంత్ర వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని భాగ్యనగర్‌లో ఉన్న నారాయణ ఒలంపియాడ్ స్కూల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం పెద్దిరెడ్డి, కో ఆర్డినేటర్స్ శరత్, మోహినీ, అనంత లక్ష్మీ, క్లస్టర్ ప్రిన్సిపల్ వేదవతి పాల్గొని జెండా వందనం కార్యక్రమాన్ని పూర్తి చేశారు. గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను తెలిజేసి భారతీయులందరూ దేశంపై భక్తి, గౌరవాలతో ఉండాలని సేవా, త్యాగం భావనలు పెంపొందించుకోవాలని విద్యార్థులను వివరించారు. అనంతరం దేశభక్తి గేయాలు, నృత్యాలు, నాటికలతో కన్నుల విందుగా అలరించాయి. ఆటల పోటీల్లో, పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థి, విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు, మెడల్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్, క్యాంపు కార్యాలయంలో గణతంత్ర వేడుకలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దిన వేడుకలు కలెక్టరేట్లో జరిగాయి. జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు జాతీయ పతాకావిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రాజ్యాంగ అమలు స్ఫూర్తితో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను, పథకాలను సమర్ధంగా ప్రజల్లోకి తీసుకెళ్లి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అధికారి యంత్రాంగం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ ఆర్. శ్రీలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయంలోనూ, హైదర్ క్లబ్‌లోనూ జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

జిల్లా అభివృద్ధిలో ప్రజలు, ఉద్యోగులందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## టిడిపి గెలుపుకు ఐటీ ఉద్యోగులు కృషి చేయాలి

### టిడిపి ఫోరమ్ ఐటీ సభ్యులతో దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ గెలుపుకు ఐటీ ఉద్యోగులు పని చేయాలని మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సూచించారు. నగరంలోని టీడీపీ కార్యాలయం నందు బెంగళూరు టీడీపీ ఫోరమ్ ఐటీ సభ్యులుతో సమావేశం అయ్యారు. దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఐటీలో స్థిరపడ్డ ఉద్యోగులు లక్షలో సంపాదించి వారి తల్లితండ్రులకీ తోడుగా నిలుస్తున్నారు. వారి ఆర్థిక అభివృద్ధికి కారణం చంద్రబాబు నాయుడు అని వివరించారు. వచ్చే ఎలక్షన్‌లో మీ వంతు సహాయంగా మీ గ్రామాలలో టీడీపీ మెజారిటీ కోసం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐటీ ఉద్యోగస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ దేవస్థానంలో గోపూజ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ఈనెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు దేవాలయ వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించినట్టు ఆలయ ఈవో ఆర్ శివశంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. మొదటి రోజున పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో గోవు పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని ఆలయం చుట్టూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం వారం రోజులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేపట్టాలని ఈవో శివశంకర్ తెలిపారు.

## వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేయండి

### టేబుల్ స్టాండ్ సైకిళ్లను పంపిణీ చేసిన డాక్టర్ ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, వైఫల్యాలు సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి చొచ్చుకుపోయే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మన టిడిపి సోషల్ మీడియా యాప్ నందు యాక్టివ్‌గా పని చేస్తూ నియోజకవర్గ లెవెల్ 6 స్టేజి పూర్తి చేసిన టిడిపి సభ్యులకు శుక్రవారం కనిగిరి టిడిపి కార్యాలయంలో 25 మంది టీడీపీ సభ్యులకు టేబుల్ స్టాండ్ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను సోషల్ మీడియా ప్రచార మాధ్యమాలలో విస్తృతంగా చేపట్టాలన్నారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను కూడా సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ విజయం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్. జంషీర్ అహ్మద్, ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు మార్నేని రామకృష్ణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నల్లబోతుల నాగరాజు, పోకా నాయుడు, జింకా మధు, కోటపాటి రాము, మాదినేని శ్రీనువాసులు, షరీఫ్, కరాటే యాసిన్, మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, గోనా సుధాకర్, గాదె శేషు, సుతారి కోటి, అచ్చాల రవి, గడ్డం కోటేశ్వరరావు, ఎండ్లూరి అశోక్, దొర తిరుపతయ్య పాల్గొన్నారు.

## మీ కృషి మరువలేనిది: దామచర్ల సత్య

బెంగుళూరు తెదేపా ఫోరం సభ్యులకు ప్రశంసలు

ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాగా పనిచేశారంటూ కితాబు

2024 ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో పని చేయాలని పిలుపు



కొండపి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమం విజయవంతం చేయడంలో బెంగుళూరు టీడీపీ ఫోరం సభ్యుల కృషి మరువలేనిదని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. శుక్రవారం బెంగుళూరు టీడీపీ ఫోరానికి చెందిన ప్రకాశం జిల్లా సభ్యులు సత్యను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా సత్య ఫోరం సభ్యులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ ఎన్నికల్లో బెంగుళూరు టీడీపీ ఫోరం సభ్యులు బాగా కష్టపడి పనిచేయడం మంచి పరిణామం అన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన అరాచకాలకు అడ్డాగా మారిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరుగుతుందని, 20 లక్షల ఉద్యోగాలు కల్పన లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో బెంగుళూరులో వున్న తెలుగుదేశం పార్టీ సభ్యులను ఏకతాటిపైకి తేవాలని కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని, భవితారాల భవిష్యత్తు బాగుంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సత్యను కలిసిన వారిలో జిల్లాకు చెందిన టీడీపీ ఫోరం సభ్యులు ఉన్నారు.

## దామచర్ల గెలుపు మనందరి బాధ్యత

### 16వ డివిజన్‌లో 'నారీ కోసం - నాగ సత్యలతమ్మ'



ఒంగోలు, మేజర్‌న్యూస్:'నారీ కోసం-నాగ సత్యలతమ్మ' కార్యక్రమాన్ని శుక్రవారం ఒంగోలు నగరంలోని 16వ డివిజన్ స్థానిక మహిళలుతో కలిసి స్థానిక సమస్యలు గురించి మాట్లాడుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగ సత్యలత మాట్లాడుతూ రేపు మన ప్రభుత్వం వచ్చిన వెంటనే అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేసి నగరంలో ఎక్కడ డ్రైనేజీ సమస్యలు, దోమలు సమస్యలు లేకుండా చేస్తామన్నారు. అదే విధంగా ఆగిపోయిన టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకి అందజేయడం జరుగుతుందన్నారు. అందరూ కలిసి కష్టపడి పనిచేసి అమరావతి రూపశిల్పి నారా చంద్రబాబు నాయుడుని, ఒంగోలు నగర అభిరుద్ధి ప్రదాతదామచర్ల జనార్ధన్ ని గెలిపించుకోవా లని, అలానే జనార్ధన్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంని మరింత అభివృద్ధి బాటలో నిలపాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 16వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,అభిమానులు పాల్గొన్నారు.



## జండావిష్కరణ చేసిన తహసిల్దార్ షాహిదా



కొనకనమిట్ల,మేజర్‌న్యూస్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ షాహిదా జండావిష్కరణ చేశారు. జండావందనం చేశారు. కార్యక్రమంలో విఆర్ఓలు, విఆర్ఏలు పాల్గొన్నారు.

## ఉత్తమ సిడిపిఓగా సుధామారుతి

పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి సిడిపిఓ సుధామారుతి అందిస్తున్న సేవలకు ఉత్తమ అధికారిణిగా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. మరింత మెరుగైన సేవలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్దిదారులకు అందచేస్తామని ఈసందర్భంగా సుధామారుతి చెప్పారు. ఒంగోలులో ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మల్లికా గార్గ్‌లు సందర్శించారు. పిడిని అభినందించారఉత్తమ అవార్డు అందుకున్న సుధమారుతిని పిడితోపాటు, జిల్లా సిడిపిఓలు, సూపర్‌వైజర్లు సుభాషిణి, సావిత్రి, ప్రసన్న, సుచరిత తదితరులు అభినందించారు.



## ఉత్తమ ఫిజియె థెరఫిస్ట్‌గా యశ్వంత్‌బాబు



పొదిలి,మేజర్‌న్యూస్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిం చిన గణతంత్ర వేడుకల్లో మార్కాపురం రిమ్స్ వైద్యశాలలో ఫిజియో థెరపిస్ట్‌గా పనిచేస్తున్న పొదిలికి చెందిన డాక్టర్ పావులూరి యశ్వంత్‌బాబు ఉత్తమ ఫిజియో థెరపిస్ట్‌గా ఎంపికయ్యారు. వీరికి డిఎంఅండ్‌హెచ్ఓ రాజ్యలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ ఫిజియో థెరపిస్ట్ అవార్డు అందచేశారు.

## ఉత్తమ సూపరిండెంట్‌గా జిలానీ బాష



పొదిలి,మేజర్‌న్యూస్ : స్థానిక ఆర్‌డబ్లుఎస్ డివిజన్ కార్యాలయంలో సూపరిండెంట్‌గా పనిచేస్తున్న ఆర్.జిలానీబాష ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. ఈమేరకు జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు.

## పలుకూరులోఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలుకూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. పలుకూరు గ్రామ సర్పంచ్ వీరమల్లు శ్రీను కార్యక్రమంలో పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ వీరమల్లు రాజ్యాంగస్ఫూర్తిని రాజ్యాంగం ద్వారా మనకుకలిగినహక్కులు, ప్రజా జీవిన విధానంకు రాజ్యాంగంకల్పించిన అవకాశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం వివిధపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో 75వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బి.విజయ జండా ఎగరవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల, బివి సుబ్బయ్య హైస్కూల్‌లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దుంపా. రమణమ్మ మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచి రెడ్డి, సంతనూతలపాడు సర్పంచి దర్శి నాగమణి, అధికారులు యుఓఆర్డి జి.రామకృష్ణ, ప్రతాప్ కుమార్, ఎండిఓ రాఘవ ప్రభుత్వ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో ఘనంగా గణతంత్ర వేడుకలు





చీమకుర్తి, మేజర్‌న్యూస్ః గణతంత్ర్య వేడుకలు చీమకుర్తిలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ఉద్యోగ సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘననివాళుర్పించారు.

**– తహశీల్‌దారు కార్యాలయంలో....**

చీమకుర్తి తహశీల్‌దారు కార్యాలయంలో తహశీల్‌దారు పిన్నిక మధుసూదనరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్‌దారు బి.సాయి శ్రీనివాస్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్‌దారు శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరెడ్డి, సర్వేయర్లు, వి.ఆర్.ఓ.లు,రెవిన్యూసిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**– మండల పరిషత్ కార్యాలయంలో...**

మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎంపిడిఓ రాఘవేంద్ర, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల పరిషత్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**– మున్సిపల్ కార్యాలయంలో......**

చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యకమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు, కోఆప్షను సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, వైఎస్సార్‌పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**– తపాలాశాఖ ఆధ్వర్యంలో...**

చీమకుర్తి ఉప తపాలశాఖ కార్యాలయంలో సబ్ పోష్టుమాష్టరు కాలే రామారావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌పోష్టుమాష్టరు మరియు వాసుబాబు, మస్తాన్ వలి (గాంధీ) మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యంఆర్‌పియస్ గణతంత్ర వేడుకలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్‌కి శుక్రవారం 75వ గణతంత్ర రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయటం జరిగినది. ఈ జెండా ఆవిష్కరణన ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు గూడూరు శేఖరు ఆవిష్కరించారు. అనంతరం కనిగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు జెపి రాజు మాదిగఅంబేద్కర్‌కి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు రాజ్యాంగం రాసి ప్రజల చేతుల్లో పెడితే ఈనాటి పాలకులు ప్రజలకు అవసరాలు తీర్చకుండా వారి ఇష్టానుసారంగా రాజ్యాంగం సవరించుకొని పేద మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బంది చేస్తున్నారని వారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు గుర్తించి సామాన్య పేద మధ్య తరగతి కుటుంబాలను ఆదుకోవాలని వారన్నారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, రైతు విభాగ నియోజకవర్గ నాయకులు ఇంద్ర గోపాల్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు కసునూరి మౌలాలి, దైరెడ్డి, సుబ్బారెడ్డి, మీనిగా కాశయ్య, తగరం అంకయ్య, జుటీకే రామయ్య, నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్ చిట్టి నరసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలని కోటారెడ్డి నగర్‌లోని శ్రీ చైతన్య హైస్కూలులో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ బి.సురేష్ జాతీయ జెండా వందన సమర్పణ కార్యక్రమము చేశారు. ప్రిన్సిపల్ ఉపన్యాసము అనంతరం విద్యార్థిని విద్యార్థుల జాతీయ గీతాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ప్రత్యేకంగా 150 అడుగుల జాతీయ జెండాను శ్రీ చైతన్య హైస్కూలు నుండి పోస్టాఫీస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆర్.ఐ అనిల్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ బి.సురేష్, డీన్ జి.బ్రహ్మయ్య, టీచర్లు మరియు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడుదాంఆంధ్రలో కందుకూరు 3వ సచివాలయం టీం గెలుపు



కందుకూరు, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్ర ప్రోగ్రాం లో భాగం గా 25 జనవరి వ తారీకు కందుకూరు బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్ లో జరిగిన నియోజకవర్గం స్థాయి జరిగిన పురుషుల క్రికెట్ క్రీడలో కందుకూరు అర్బన్ కు సంబంధించిన నలమల వారితోట(బృందావనం)-3 వ సచివాలయం, ఉలవపాడు టీంలు తలపడ్డాయి. ఈ మ్యాచ్ లో ఉలవపాడు టీం పై కెప్టెన్ పి.దినకర్ సారాధ్యంలో బృందావనం టీమ్ 11 పరుగుల తేడాతో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, పిఇటి మాస్టర్ పి శ్రీనివాసరావు, నల్లమలవారి తోట సచివాలయం అడ్మిన్ సుబ్బారావు పాల్గొన్నారు.

## చీమకుర్తి మండల ఎస్‌టియు నూతన కార్యవర్గం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండల ఎస్.టి.యు.నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఎస్.టి.యు.ఏపి.చీమకుర్తి మండల నూతన అధ్యక్షురాలుగా పి.పద్మావతి, ప్రధాన కార్యదర్శిగా ఎన్.వి.శేషమ్మ, ఆర్థిక కార్యదర్శిగా జి.మనోరంజని, ఉపాధ్యక్షులుగా షేక్ ఖాదర్‌భాషా, సి.హెచ్.శేషిరెడ్డి, జి.లక్ష్మి, పి.రామశర్మ, కార్యదర్శులుగా డి.వి.నారాయణ రెడ్డి, కె.వి.సురేష్, షేక్ నసీమా భాను, ఎస్.కె.రజియా బేగం, జిల్లా కౌన్సిలర్లుగా పి.ఒగ్గా, జి.శ్రీదేవి, వెంకటేశ్వరరెడ్డి, జి.శ్రీనివాసరావు, ఎస్వీ సంజీవి, ఉపాధ్యాయ వాణి కన్వీనర్‌గా పి.సులోచన, ఫైనాన్స్ కమిటీ మెంబర్లుగా ఐ.ప్రసాదు కిరణ్ కుమార్, పి.రాఘవరామ, బి.అర్జున్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఎన్నికల అధికారిగా వేమా శేషు, పరిశీలకులుగా కడియాల ప్రసాదు వ్యవహరించారు.

## చీమకుర్తి అధికారులకు ఉత్తమ ప్రశంసాపత్రాలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః గణతంత్ర దినోత్సవాల సందర్భంగా వివిధ శాఖలల్లో పనిచేస్తున్న అధికారులకు జిల్లా కలెక్టరు దినేష్ కుమార్, జిలా ఎస్పీ మల్లికా గార్గ్ చేతుల మీదగా ప్రశంసాపత్రాలు అందకున్నారు. చీమకుర్తి తహశీల్‌దారు పిన్నిక





మధుసుదనరావుకు జిల్లా ఉత్తమ తహశీల్‌దారుగా ప్రశంసాపత్రాన్ని, స్పెషల్ బ్రాంచిల్ ఎ.యస్.ఐ.గా విధులు నిర్వహిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు సురేష్‌కు ఉత్తమ ప్రశంసాపత్రాన్ని , మెప్మాలో పనిచేస్తున్న డి.ఇ.ఓ.ఆలూరి చిరంజీవి కి ఉత్తమ ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రశంసాపత్రాలు అందుకున్న అధికారులకు పలువురు అభినందనలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాద క్షతగాత్రునికి ఆర్థిక సాయం



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలం గురిజేపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పగడల గురుమూర్తి కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయలను యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండ పాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జెడ్పిటిసి చేదూరి విజయ భాస్కర్, సర్పంచ్ ఫిలిప్, మండల వైసీపీ కన్వీనర్ కొప్పర్తి ఓబుల్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొర్రపోలు జయరావు, వైసీపీ నాయకులు బాల చెన్నయ్య, గ్రామ వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై మహేష్‌కు ఉత్తమ సేవా పురస్కారం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా స్థాయిలో( రిపబ్లిక్ డే) గణతంత్ర వేడుకల సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ చేతులమీదుగా ఉత్తమ సేవ పత్రంను గిద్దలూరు సబ్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్‌బి కానిస్టేబుల్ శ్రీనివాసులు కోర్టు కానిస్టేబుల్ ప్రసాద్ హెూంగార్డ్ రామకృష్ణకు అందజేశారు.

## వైసీపీ అరాచక పాలనను గద్దెదించాలి

**- పోక నాయుడుకు టేబుల్ స్టాండ్ సైకిల్‌ను అందజేసిన డాక్టర్ ఉగ్ర**



పొమూరు, మేజర్‌న్యూస్: ప్రజా వ్యతిరేక విధానాలు అవలం బిస్తున్న వైసీపీ అరాచక పాలనలపై పోరాడాలని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా పని చేసినందుకు రాష్ట్ర టిడిపి పార్టీ కార్యాలయం నుంచి మంజూరైన టేబుల్ స్టాండ్ సైకిల్‌ని కనిగిరిలోని అమరావతి గ్రౌండ్‌లో రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టీఎన్ఎస్ వి జిల్లా మాజీ కార్యదర్శి పోక నాయుడు బాబుకు శుక్రవారం టేబుల్ స్టాండ్ సైకిల్ ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన పార్టీ అభ్యర్థుల విజయానికై మన టిడిపి సోషల్ మీడియా వారియర్స్ అందరూ కష్టపడి పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్. జంషీర్ అహ్మద్, ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు మార్నేని రామకృష్ణ, టిడిపి ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ ఉదయ్ కిరణ్‌కి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పురస్కారం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఇనమనమెల్లూరు రైతు భరోసా కేంద్రంలో హార్టికల్చర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జి.ఉదయ్ కిరణ్ ఉత్తమ ఎంప్లాయ్ అవార్డును అందుకున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఒంగోలు పేరడే గ్రౌండ్లో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై.గోపీచంద్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. రైతులకు ఇన్ టైంలో ఈ-క్రాప్ బుకింగ్ చేయడం, ఆఫీస్ మెయింటెన్స్ రిజిస్టర్స్ కచ్చితంగా నమోదు చేయడం వంటి సేవలకు గాను ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు లభించిందని ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ సిబ్బంది అభినందించారు.

## మోటుమాల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డికి ఉత్తమ పురస్కారం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మోటుమాల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి పంచాయతీ రంగంలో చేసిన సేవలకు ఉత్తమ పురస్కారం అందుకున్నట్లు గ్రామ సర్పంచ్ కోడూరు గోపి తెలిపారు. శుక్రవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ జిల్లా వ్యాప్తంగా వివిధ డిపా ర్ట్మెంట్లలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నందు తన ఉత్తమ పనితీరుకి కొత్తపట్నం మండలం లోని మోటు మాల గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేయుచున్న కాటా వెంకటేశ్వర్ రెడ్డికి ప్రశంసా పత్రం కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతులమీదుగా అందించడం జరిగింది. ఉత్తమ పనితీరుతో ప్రతిభ చూపిన పంచాయతీ కార్యదర్శిని పలువురు అధికారులు ప్రశంసించారు. అదేవిధంగా కొత్తపట్నం గ్రంధ పాలకుడు అజయ్ బాబు చేసిన సేవలను గుర్తించి ఉత్తమ పురస్కారం అందుకున్నారు.

## 28న బీసీ ఉద్యోగుల సమావేశంను విజయవంతం చేయాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో జరిగిన బీసీ ఉద్యోగుల సమావేశంకు ఆలయ అధ్యక్షులు



ఓ.వెంకటయ్య అధ్యక్షత వహించారు. మార్కాపురం పట్టణ నందు ఈనెల 28 ఆదివారం జరగబోయే సమావేశంకు గిద్దలూరు నియోజకవర్గంలోని బీసీ ఉద్యోగులంతా హాజరుకావాలని కోరారు. బీసీలందరూ ఐకమత్యంగా ఉండి బహుజనుల వాదాన్ని బలపరచాలని అన్నారు. హాజరైన ఉద్యోగులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ తెలియజేస్తూ బీసీ వాదానికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పిచ్చయ్య, చల్లా రమేష్, అశ్వని కుమార్, బాల రంగయ్య వెంకటేశ్వర్లు, బాల గురవయ్య శివప్రసాద్, శివకుమార్, బాల గురవయ్య, జంగాల బాలయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ డీప్ బోర్ ప్రారంభం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని మండలం కలనూతల గ్రామంలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ - మార్కాపురం వారి ఆధ్వర్యంలో డీప్ బోర్ వేయడం జరిగింది. పెద్దారవీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.రాజ్ కుమార్, కలనూతల గ్రామ సర్పంచ్ గొర్రా భూలక్ష్మి చేతుల మీదుగా జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్, డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం.శేఖర్ ప్రారంభించడం జరిగింది. కలనూతల గ్రామంలో దాదాపు 200 కుటుంబాలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు యస్.సి పాలెం గ్రామ పెద్దలు, తెలుగు బాప్టిస్ట్ సంఘ పెద్దలు మార్కాపురంలోని జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఆఫీస్‌కి వచ్చి వారి ఇబ్బందులను గురించి బిషప్ రెవ.డాక్టర్ గుర్రం శేఖర్‌కి తెలియజేయగా బిషప్ రెవ.డాక్టర్ గుర్రం శేఖర్ స్పందించి దాదాపు 2 లక్షల రూపాయలు వెచ్చించి డీప్ బోర్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా బిషప్ రెవ.డాక్టర్ గుర్రంశేఖర్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ప్రజల నీటి అవసరత గుర్తించి బీదలకు సహాయం చేయుట చాలా ఆనందదాయకంగా భావించి, పేదలకు సహాయం చేస్తే భగవంతుడు మనకు సహాయం చేస్తాడని భావిస్తూ ఈ సహాయము కలనూతల గ్రామానికి చేస్తున్నామని బిషప్ రెవ.డాక్టర్ గుర్రం శేఖర్ తెలియజేశారు. ఈ డీప్ బోర్ కార్యక్రమం జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ ట్రెజరర్ సునీతా రూత్ బెన్ని సమక్షంలో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జె.ఎల్ యమ్ సొసైటీ కో ఆర్డినేటర్ యమ్‌యస్ విజయ్ కుమార్, ఫీల్డ్ సూపర్వైజర్ బుట్టి దిలీప్ కుమార్, ఫీల్డ్ వర్కర్స్ పులుకూరి ఇమ్మానుయేల్, ఆలేటి నాసరయ్య, పల్లె ఓబులేసు, సంఘ పెద్దలు కటికల సాల్మన్, చిలక యోసేపు, కటికల దావీదు, చేదూరి పిచ్చయ్య, స్థానిక సంఘకాపరి యద్దనపూడి ఇశ్రాయేలు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో శుక్రవారం జరిగిన 75వ గణతంత్ర వేడుకలుప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో ఘనంగా జరిగినవి. టంగుటూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పిన్నింటి రత్నజ్యోతి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కే సంజీవరావు జండా ఎగరవేశారు. స్థానిక వెలుగు కార్యాలయంలో, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అధికారులు జాతీయ జెండాని ఎగురవేశారు. టంగుటూరు పంచాయతీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి నర్రా జగదీష్ బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దిరాల మమత, మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ పంచాయతీ వార్డు సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొని అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం, దాని విలువలు తెలియజేస్తూ భారత రాజ్యాంగం ద్వారానే భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడ కొనసాగిస్తుందని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఖాదర్ బాషా జాతీయ జెండాను ఎగురవేశారు. పొగాకు బోర్డులో వేలం నిర్వహణ అధికారి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర వేడుకలను జరిపారు. ప్రభుత్వ బ్యాంకులు, ప్రభుత్వ పాఠశాలలతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని సచివాలయ కేంద్రాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి.

## బాధితులకు ఆర్థిక సహాయం



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: శుక్రవారం యర్రగొండపాలెం మండలం గురిజేపల్లి గ్రామంలో అగ్నిప్రమాదం వల్ల రెండు గడ్డివాములు దగ్ధమ య్యాయి. ఈ విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ హుటాహుటిన గురిజేపల్లి గ్రామం చేరుకొని బాధితులైన అచ్చయ్య, వెంకటేశ్వర్లును పరామర్శించి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. బాధితులకు ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో యర్రగొండపాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్,జెడ్పిటిసి చేదూరి విజయ భాస్కర్, సర్పంచ్ ఫిలిప్, మండల వైసీపీ కన్వీనర్ కొప్పర్తి ఓబుల్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొర్రపోలు జయరావు, వైసీపీ నాయకులు బాల చెన్నయ్య, గ్రామ వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బిఎల్‌ఓగా అవార్డు అందుకున్న షేక్ ఆరిఫా



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గడియపూడి గ్రామ, గ్రామ రెవిన్యూ అధికారిణిగా పనిచేయుచున్న షేక్ ఆరిఫా గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదగా ఉత్తమ బిఎల్ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్) అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న షేక్ ఆరిఫాని మండల తహసిల్దారు, కార్యాలయపు సిబ్బంది, సహచర గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు, గ్రామ ప్రజా నాయకులు, సచివాలయ సిబ్బంది అభినందించారు.

## ఉత్తమ సిహెచ్‌ఓగా అవార్డ్ అందుకున్న షేక్ ముంతాజ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కృష్ణంశెట్టిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న షేక్ ముంతాజ్ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ప్రజలకు అనునిత్యం ఎల్లవేళలా మెరుగైన వైద్య సేవలు అందిస్తూ విధి నిర్వహణలో చేస్తున్న సేవలను ఉన్నతాధికారులు, ప్రభుత్వం గుర్తించి ఉత్తమ సిహెచ్‌ఓగా ఒంగోలులో గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, డీఎంహెచ్వో రాజ్యలక్ష్మి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలు, వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రంథ పాలకుడు అజయ్ బాబుకు ఉత్తమ పురస్కారం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు పోలీస్ పెరడ్ గ్రౌండ్స్ నందు జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా గ్రంథాల యసంస్థ తరపున కొత్తపట్నం శాఖా గ్రంథాలయం గ్రంథపాలకుడు సి.హెచ్.అజయ్ బాబుకు ఉత్తమ గ్రంథపాలకుడుగా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రశంసా పత్రం అందజేశారు. గ్రంథాలయ చైర్‌పర్సన్ రాచగొర్ల వెంకట సుశీల పిచ్చయ్య యాదవ్, కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి అభినందనలు తెలియజేశారు. కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి మాట్లాడుతూ కొత్తపట్నం శాఖ గ్రంథాలయం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహణ, గ్రంథాలయ అభివృద్ధి పాఠకులకు సేవలు అందించిన సందర్భంగా ప్రశంస పత్రం అందుకున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పీసిపల్లి, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని ప్రభుత్వ కార్యా లయాల్లో ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కోటయ్య జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సువర్ణ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బోరిగొర్ల ఉషా మురళి, ఎంపీడీవో వసంతరావు నాయక్, పోలీస్ స్టేషన్లో ఎస్సై సైదుబాబు, మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి అనుగుణంగా నేటి తరం నాటి మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకొని వారి ఆశయాలు అనుగుణంగా నడుచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఎందరో త్యాగధనుల ఫలితమే గణతంత్ర దినోత్సవం



మార్టూరు, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మార్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో జండా వందనం చేశారు అనంతరం ఏడు గురు బాలబాలికలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పాఠశాలనందు వారి బయోడేటా గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పినవారికి ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబ శివరావు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితంగా ఈ రోజు మనం 75 వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపు కొంటున్నామని అన్నారు. పాఠశాలల్లోని బాలబాలికలు ఎలాంటి భేదాలు లేకుండా భారతీయులందరు నాస హెూదరులని ప్రతిజ్ఞ చేసినట్లుగా అందరితో స్నేహభా వంగా మెలగాలని అప్పుడే త్యాగధనులను మనం గౌరవించినట్లౌవుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, జాష్టి సాంబశివరావు, చెరుకూరి అంజిబాబు, మురకొండ ఈశ్వరప్రసాద్, శాఖమూరి వెంకట్రామయ్య, మాదాల సాంబశివరావు, షేక్ సైదా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బాలబాలికలు పాల్గొన్నారు.

**మారుతి శేషమాంబ ఆధ్వర్యంలో ....**



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలుస్థానిక మండలంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో భవనం మారుతి శేషమాంబ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భవనం మారుతి శేషమాంబ మండల విద్యా శాఖ అధికారి వి. వెంకటేశ్వరరావు, పాల్గొని జాతీయ జెం డాను ఎగరవేశారు. అనంతరం జాతిపిత మహాత్మా గాం ధీజీ మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి కే పద్మజ మరియు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ....**



నిజాంపట్నం, మేజర్ న్యూస్ : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి అధ్యక్షతన ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరినాథ్ బాబు, వైస్ ఎంపీపీ చంటి, సర్పంచ్ కట్టా పోలేరమ్మ, ఉప సర్పంచ్ మార్కండేయులు, ఎంపీటీసీలు నాజర్ ఖాన్, ఎల్ఎస్అర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కే.నెహ్రూ బాబు, నిజాంపట్నం, అడవులదీవి పోలీస్ స్టేషన్ లలో ఎస్ఐలు ఎస్.రమేష్, ఎస్.వెంకట రవి అలాగే మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో ఉపాధ్యాయులు జాతీయ జెండా లను ఎగరవేసి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1950 జనవరి 26న భారతదేశము రిపబ్లిక్ గా అవతరించిం దన్నారు.స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను మనం అందరం స్మరించుకొని నివాళులర్పించుకోవాలని పిలుపునిచ్చారు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యములు ఎందరో సమరయోధుల ఆత్మార్పణ ఫలమన్నారు.

# రాజ్యాంగం హక్కులను అణిచివేస్తున్న ప్రభుత్వాలు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: అంగన్వాడి లు 42 రోజులు చేసిన సమ్మెను సాధించిన విజయాలపై శుక్రవారం భట్టిప్రోలు లో అభినందన సభ జరిగింది.సభకు అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు బి రమాదేవి అధ్యక్షత వహించారు.ముందుగా రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.సభకు ముఖ్య అతిథిగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా పక్షపాతి అని చెప్పుకుంటూ అంగన్వాడీ మహిళలపై నిర్బంధాలను విధించిందన్నారు.విజయవాడలో నిరాహారదీక్ష చేస్తున్న అంగన్వాడీలను వారికి అండగా ఉన్న వర్కర్లు, హెల్పర్లను తెల్లవారు జామున మూడు గంటల సమయంలో మగ పోలీసులను మహిళలపై ఉపయోగించి అరెస్టు చేయడం దూరప్రాంతాలకు తీసుకువెళ్లడం ప్రభుత్వం చేతగానితనమన్నారు.ఈ ప్రభుత్వం మీడియా ముందు మహిళల గురించి మాట్లాడుతుంద న్నారు.డిమాండ్స్‌ని పరిష్కరించుకోవడానికి విజయవాడకు వచ్చి ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తున్న అంగన్వాడీ మహిళలను అక్రమ అరెస్టులకు పాల్పడిం దని, సమస్యలు పరిష్కరించడం చేతగాని ఈ ప్రభుత్వం ఆఖరికి ఉద్యోగాల నుండి తొలగిస్తామనీ బెదిరింపులకు దిగింది, అయినా అంగన్వాడీలు ప్రభుత్వ



బెదిరింపులకు తలోగ్గకుండా చివరి వరకు నిలబడి అంగన్వాడి మహిళలు పోరాడి సమస్యలను పరిష్కరించుకున్నారన్నారు.మా దగ్గర డబ్బులు లేవని ముందుగా చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం చివరికి యూనియన్ నాయకులతో చర్చించి జూలై నెలలో జీతాలు పెంచుతామని వ్రా తపూర్వకమైన ఒప్పందాన్ని చేసుకుని ప్రభుత్వం మరుసటి రోజు నుండి అంగన్వాడీలందర్నీ ఉద్యోగాలలో జాయిన్ కావాలని తెలిపారు. కానీ కొంతమంది వైసీపీ పార్టీ నాయకులు అంగన్వాడీలు ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని తిరిగి ఉద్యోగాలలో చేరారని తప్పుడు ప్రచారాన్ని గ్రామాల్లో చేస్తున్నారన్నారు.ఇటువంటి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చర్చల సందర్భంగా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే మరో పోరాటానికి అంగన్వాడీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంగన్వాడి యూనియన్ అమర్తలూరు ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు బి అగస్టీన్ మాట్లాడుతూ సమ్మె అనంతరం తిరిగి ఉద్యోగాల్లో చేరిన అంగన్వాడి వర్కర్ల హెల్పర్ల మీద సూపర్వైజర్లు వేధింపులకు గురి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి వేధింపులకు గురి చేయమని హామీని ఇచ్చిందని దానికి అనుగుణంగా ప్రాజెక్టులో ఉన్న అధికారులు పనిచేయాలని వేధింపులు మానుకోవాలని కోరారు లేనియెడల ప్రాజెక్టు అధికారులపై పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు బాపట్ల జిల్లాలో జరిగిన 24 గంటల నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న ప్రాపరాన్ని యోహాను కుమారి,మమతలను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల నాయకులు గృహలక్ష్మి,సూర్యలక్ష్మి,చల్లమ్మ,మమత, సిఐటియు భట్టిప్రోలు మండల కార్యదర్శి జి సుధాకర్,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి మనోజ్ కుమార్,యుటిఎఫ్ మండల అధ్యక్షులు సురేష్, చేనేత కార్మిక సంఘం నాయకులు మురుగుడు సత్యనారాయణ, దీపాల సత్యనారాయణ,కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు నాగరాజు, కోనేటిపురం మాజీ సర్పంచ్ కుటుంబరావు,అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ మండల అధికారులుగా ప్రశంసా పత్రాలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగులువిధి నిర్వహణలో ఉత్తమ సేవలందించి పాలనాపరంగా ప్రజలకు ఉత్తమ సేవలందించి ప్రజా మన్ననల్ని పొందిన మండల వివిధ శాఖల అధికారులకు ప్రభుత్వం ఎంపిక చేసి 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందుకున్నారు. త్రిపురాంతకం మండలంలో గ్రామ పంచాయతీరాజ్ శాఖలో త్రిపురాంతకం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా మండల విస్తరణ అధికారిగా ఉత్తమ సేవలు అందించిన మురళీమోహన్ రావు త్రిపురాంతకం దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహిస్తున్న ఈదులు చెన్నకేశవరెడ్డి నాగార్జునసాగర్ కాలువల విభాగం త్రిపురాంతకం అసిస్టెంట్ ఇంజనీర్గా జి.నీలిమ, మండల పరిషత్‌లో టైపిస్టుగా పనిచేస్తున్న దివ్యవాణి, జాతీయ ఉపాధి హామీ పథకం శాఖలో ఏపీవో సుజాత, త్రిపురాం



తకం ఫీల్డ్ అసిస్టెంట్ నాసర్ రెడ్డి, పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న పాండు రంగయ్య తదితరులను ఉత్తమ సేవలందించిన ఉద్యోగులుగా జిల్లా కలెక్టర్ గుర్తించి వారికి ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవకులుగా ప్రశంసాపత్రాలను జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అందజేశారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు స్టేషన్, పంచాయితీ కార్యాలయంల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా, పోలీసు స్టేషన్లో యస్ఐ అనిల్ కుమార్, జిల్లా పరిషత్ హైస్కూలులో ప్రధానోపాధ్యాయురాలు ఖాదరున్నిసా బేగం, పియంసి సభ్యులు, కెజిబివిలో సిబ్బంది, గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద కార్యదర్శి రాంప్రసాద్, ఉపసర్పంచ్ పి.నరసయ్య, వార్డు సభ్యురాలు ఇండ్ల ధనలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, పలువురు నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల వద్ద పలువురు మాట్లాడుతూ



మహనీయుల త్యాగాలను స్మరించుకుని వారి ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం ఫలితంగా మనం స్వేచ్ఛగా ఉండి మనహక్కులు మనం పొందగలుగుతు న్నామని అంతేకాకుండా దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచ దేశాల మధ్య నిలిచామంటే మహనీయుల త్యాగాల ఫలితమే అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయాశాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎ న్ సి సి క్యాడెట్స్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించిన మహనీయులను స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప వ్యక్తులను స్మరించుకోవాలని తెలిపారు. మనకు 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని కనుక ప్రతి ఏడాది అదే తేదీన ఈ గణతంత్ర వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ మానవ నాగేశ్వరావు మాట్లాడుతూ మన రాజ్యాంగంలో కుల ,మత ,లింగ ,వర్ణ వివక్ష లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను కల్పించారని ప్రతి పౌరుడు దేశ సేవకు దేశాభివృద్ధికి పాటుపడేలా బాధ్య తలను కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమమునకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ 1. దొప్పలపూడి రామమోహన రావు , 2. గెల్లి దిలీప్ కుమార్ , జాయింట్ సెక్రెటరీ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్ , ట్రెజరర్ తాళ్లూరి రామకృష్ణ , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ , కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ.డి నిరంజన్ బాబు వివిధ విభాగపు అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉత్తమ డిటిగా పుల్లారెడ్డి, బి.ఎల్.ఓగా శాంతి ప్రియా



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఉత్తమ డిప్యూటీ తహసీల్దార్‌గా జి.పుల్లా రెడ్డి, ఉత్తమ బి.ఎల్.ఓగా శాంతి ప్రియా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్.పి మల్లికా గార్గ్ చేతులు మీదుగా పుల్లారెడ్డి, శాంతి ప్రియ అవార్డులను అందుకున్నారు. ఉత్తమ అవార్డు లు అందుకున్న డిటి పుల్లారెడ్డి, మహిళ సంరక్షణ కార్యదర్శి శాంతి ప్రియను పలువురు అభినందించారు.

## ఘనంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: మండల కేంద్రం కర్లపాలెంలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో డిపిఓ దాసరి రాంబాబు, ఎంపీపీ యారం వనజ ,రెవెన్యూ కార్యాలయంలో తసీల్దార్ కేశవ నారాయణ ,పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ శివయ్య ,కర్లపాలెం విద్యుత్ సబ్ స్టేషన్లో ఏ ఈ కుమార్ ప్రభుత్వ ప్రవేటు పాఠశాల లలోను మహాత్మాగాంధీ ,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లెల కుమార్ భారత గణతంత్ర దినోత్సవం ఇలా జరుపుకుంటున్నామంటే అది దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను స్మరిస్తూ సెల్యూట్ చేసే రోజు కూడా ఇదే. మన గుండెల్లో నిండిన దేశభక్తిని చాటుతూ మన భరతమాతకు వందనాలు తెలుపుకుందాం పిలుపునిచ్చారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక నారాయణ స్కూల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్ అధ్యక్షత వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారని వివిధ రాజ్యాంగాలను అధ్యయనం చేసి సమన్వయం కలిగినటువంటి నియమ నిబంధమైన రాజ్యాంగమును రూపొందించుకోవడం జరిగింది. కాబట్టి విద్యార్థులు తమ చదువుల్లోనూ పలువంశాల్లోనూ దిశా నిర్దేశం కలిగి ఉండాలని వివరించారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల వేషాధారణలో ప్రత్యక్ష ఆకర్షణంగా నిలిచారు. పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులు అలరించారు. అనంతరం విద్యార్థులకు ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మహనీయులు త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎందరో త్యాగ ధనుల మనకి స్వాతంత్ర్యం వచ్చిందని శంకరాపురం సర్పంచ్ కూరపాటి మహేశ్వరీ నారాయణ స్వామి అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో జాతీయ జండాను ఎగురవేశారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు సర్పంచ్ బహుమతులు అందచేశారు.

### రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలంలో ఎంపీడీఓ నరసింహులు, తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అబ్దుల్ హమీద్, తర్లుపాడు విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖాధికారి సుజాత, తర్లుపాడు రక్షకభట నిలయంలో ఎస్ఐ వేముల సుధాకర్, జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలు గురించి తెలియజేశారు.

### పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**- 7మంది అరెస్టు, రూ.10800 నగదు స్వాధీనం**



దర్శి, మేజర్‌న్యూస్: పేకాట స్థావరంపై దర్శి ఇంచార్జ్ ఎస్.ఐ కృష్ణయ్య దాడులు నిర్వహించారు. దర్శి లోని లంకోజనపల్లి రోడ్డులో పేకాట ఆడుతున్న 7గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.10800లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. జూదరులను కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ తెలిపారు.

# 2024లో అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయి మా ప్రజల దేవుడైన పేదల పార్టీ పెన్నిదైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోసం మళ్లీ ముఖ్యమంత్రి 2024లో ఖాయమంటూ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు జోస్యం చెప్పారు. శుక్రవారం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ 2019 న వచ్చిన సైకో పాలనను ప్రజలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు మాయ మాటలు నమ్మి ఒకసారి అవకాశం ఇవ్వమని చెప్పడంతో ప్రజలు నమ్మి ఓటు వేసినందుకు సరైన గుణపాఠం ప్రజలకు ఈ సైకో పాలన ప్రజల పాలిట రక్షణ పాలనగా కొనసాగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అయితే 2019 నుంచి ఇప్పటివరకు కొండేపి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఇంకా మండలంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండే విధంగా అభివృద్ధి ఆముదంలో ఉందన్నారు. ఈ నియోజకవర్గ 2014లో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారంతో కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలసి బాల వీరాంజనేయ స్వామి కొండేపి నియోజకవర్గానికి ముందు అడుగులో ఉంటూ ప్రజల పాలిని దేవుడుగా ఉన్న వ్యక్తి కొండేపి శాసనసభ్యులు మరోసారి గుర్తు చేశారు. ప్రస్తుతం కొండేపి ఎమ్మెల్యే స్వామికి దీటుగా ప్రతిపక్షం వైయస్సార్ అభ్యర్థులను అధికారంలో ఉన్న మంత్రులను సీటు కేటాయించిన తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమంటూ మండల పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు తెలిపారు. అయితే గత టిడిపి ప్రభుత్వ పాలన పోల్చి చూస్తే ఈ సైకో పాలన ప్రజలు విసిగి చెందిన ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయి ఎప్పుడు ఎప్పుడు ప్రజల దేవుడైన నారా చంద్రబాబునాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యేవిధంగా కంకణం పట్టుకుని ఎందుకు 1000 పిల్లలతో పేద ప్రజలు ఎదురుచూస్తున్నారని కన్వీనర్ తెలిపారు. సైకో పాలనకు రోజులు దగ్గరపడ్డాయని ప్రజలే ఈ సైకోను తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## జరుగమల్లిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



జరుగమల్లి, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో పంచాయతీ కార్యాలయాల్లో రెపరెపలాడిన జాతీయ జెండా మండల కేంద్రంలో జరుగుమల్లిలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సర్పంచ్ కె.పున్నారావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై వి. వెంకటేశ్వరరావు, ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ ఎమ్మార్వో అరుణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ బి.నాగేంద్రవదన్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా రిపబ్లిక్ డే గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

### మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ...



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రిపబ్లిక్ డే సందర్భంగా ఎంపీపీ వేగనాటి ఓసురా రెడ్డి శుక్రవారం ఘనంగా త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. ఓసురా రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధులను గుర్తు చేసుకుంటూ విద్యార్థులకు మీరు భవిష్యత్తులో దేశానికి మరెన్నో ఉన్నతమైన పదవులు పొంది మన దేశానికి ఉపయోగపడతారని ఆశిస్తూ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఆయనతోపాటు అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై బి.నరసింహారావు ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలో అన్ని స్కూళ్లలో, ప్రభుత్వ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. బెస్తవారి పేట పట్టణ ప్రభుత్వ స్కూల్‌లో జేసిఎస్ కన్వీనర్ టీవీఎస్ శర్మ 10వ తరగతి మొదటి రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి సంవత్సరంలాగే రిపబ్లిక్ డే సందర్భంగా వారికి పారితోషకం అందించారు. పలుచోట్ల ఈ కార్యక్రమాలలో అధికారులు, నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఆనందంతో త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి స్వతంత్ర యోధులను గుర్తు తెచ్చుకున్నారు.

### సరస్వతి శిశుమందిర్‌లో....



పొదిలి, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం స్థానిక సరస్వతి శిశుమందిర్‌లో పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల మండలాల ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ ఓల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత పూజ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో ఓల్డ్ యూనియన్ సభ్యులు రావూరి శ్రీకాంత్, బాల ప్రసాద్, కృష్ణ, శీను, కిలియోను, వెంకట్రావు, సిలార్,శ్రీధర్, ప్రవీణ్ ,వెంకటేశ్వర్లు, రాజు, దేవా తదితరులు పాల్గొన్నారు.

## విలియమ్ బూత్ కళాశాలలో రిపబ్లిక్ డే వేడుకలు



బాపట్ల,మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ మేజర్ తమలపాకుల శేఖర్ మువ్వన్నెల జాతీయ జెండాను , ప్రిన్సిపల్ దాసరి శ్యాం లివింగ్ స్టన్ ,కాలేజీ అభివృద్ధి కమిటీ సభ్యులు మాతంగి డేనియల్ రాజు, మందపాటి డేవిడ్ రాజు జయరావు మేధ కాలేజ్ డైరెక్టర్ మేధ శ్రీనివాసరావు అధ్యాపకులు శరత్ కుమార్ రామలింగేశ్వర రావు డాక్టర్ రాజు, నాగరాజు మొర్ల చిన్న వెంకటేశ్వరరావు మరియు విద్యార్థుల సమక్షంలో, ఆవిష్కరించారు. కరస్పాండెంట్ మేజర్ శేఖర్ మాట్లాడుతూ రిపబ్లిక్ డే విశిష్టతను, బైబిల్ గ్రంథంలో కూడా కల స్వతంత్ర పోరాటాలు మరియు 10 ఆజ్ఞలు వాటి యొక్క ప్రాముఖ్యతను మానవ జీవితానికి ఏ విధంగా అన్వయించవచ్చునో సోదాహరణముగ వివరించారు. ప్రిన్సిపాల్ శ్యామ్ లివింగ్ స్టన్ మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశమునకు శక్తివంతమైన రాజ్యాంగము తయారు చేయుటకు జరిపిన అవిరళ కృషి ని మరియు బ్రిటిష్ ప్రభు త్వం భారతదేశానికి స్వతంత్రము ఇవ్వటానికి దోహదపడిన పరిస్థితులను కూలంకషముగా విపులీకరించారు.తదుపరి రిటైర్డ్ హెచ్ఎం మాతంగి డానియల్ రాజు స్వాతంత్ర దినోత్సవం మరియు రిపబ్లిక్ డే కి గల స్పష్టమైన తేడాలను విశదీకరించారు అనంతరం మేధ శ్రీనివాసరావు అధ్యాపకులు రాజు విద్యార్థులు రిపబ్లిక్ డే విశిష్టతను తమ ప్రసంగాలలో కొనియాడారు చివరిగా ఆహుతులకుమిఠాయిలుఅందజేయడం జరిగింది.

### కె.వి.కెలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలోని ఆచార్య ఎన్.జి.రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రిన్సిపాల్, సైంటిస్ట్ డాక్టర్ ఎల్ రాజేష్ చౌదరి త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగదనులు కృషి ఫలితంగా గణతంత్రవేడుకలు ఏర్పడ్డాయని తెలిపారు. స్వతంత్ర ఉద్యమం కొరకు పోరాడి ప్రాణాలు అర్పించిన అమంవీరుల స్ఫూర్తితో దేశం కొరకుప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గీతిక చంద్ర, ఏలేనా, డాక్టర్ విజయ్ కుమార్, సుస్మిత్, జూపల్లి కోటేశ్వరరావు, గిరీష్ నాగ హరీష్, హరిత, గరికిపూడి సిబ్బంది, ఏఆర్ఎస్ సిబ్బంది, ఏఆర్ఎస్ టైం స్కేల్ సిబ్బంది, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బంది, అగ్రికల్చర్ పాలిటెక్నికల్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో ప్రభుత్వ పాఠశాలలో...**



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు కార్యాలయాలు, కాలేజీల నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ముఖ్యంగా మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ గుమ్మ పద్మజ ఎల్లేష్ మరియు తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ ఏ.వేణుగోపాలరావు స్థానిక అటవీ శాఖ కార్యాలయం నందు రేంజ్ అధికారి విశ్వేశ్వరరావు, రామచంద్ర కోట జిల్లా పరిషత్ హైస్కూల్, దోర్నాల ప్రభుత్వ వైద్యశాల అదేవిధంగా వివిధ గ్రామాలలోని పాఠశాలలు ప్రైవేటు కళాశాలలు పాఠశాలలందు అత్యంత వైభవంగా జెండా ఆవిష్కరణ చేసికార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు.

# టిడిపితోనే వెనుకబడిన వర్గాలు అభివృద్ధి

**- జయహో బిసిలో బి.వెంగయ్య, నాయకులు**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వెనకబడిన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అన్నిరంగాల్లో అభివృద్ధి చెందడానికి తెలుగుదేశం కృషిచేసినట్లు టిడిపితోనే వెనుకబడిన వర్గాలు అభివృద్ధి సాధ్యమని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య)అన్నారు. శుక్రవారం టిడిపి అధిష్ఠానం పిలుపు మేరకు మాజీఎమ్మెల్యే నియోజకవర్గ ఇంఛార్జి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు జయహో బిసి కార్యక్రమం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని వి.ఆర్.నగర్ నందు జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బిసిలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి పెద్దపీట వేశారని అంతేకాకుండా పార్టీ,ప్రభుత్వం నామినేటెడ్ పదవులలో ప్రధానపదవులు ఇచ్చి రాజకీయంగా బిసివర్గాలను తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి చేసినట్లు వివిధ కార్పొరేషన్లను ఏర్పాటుచేసి ఆర్థిక చేయూతనిచ్చి అభివృద్ధి చేసిన ఘనత టిడిపికి దక్కుతుందని ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బిసిలను మోసం చేసి ఉన్న కార్పొరేషన్లకు నిధులు ఇవ్వకుండా కేవలం ఓటుబ్యాంకుగా వాడుకుని బిసిలకు ద్రోహం చేసినట్లు రాష్ట్రంలో వెనకబడిన వర్గాల నాయకులను బెదిరించి అక్రమంగా కేసులు నమోదు చేయించి భయభ్రాంతులకు గురిచేసిన బిసిద్రోహి ముఖ్యమంత్రి జగన్ అని బిసివర్గాలకు అన్నిరంగాల్లో



ప్రాధాన్యత ఇచ్చిన టిడిపికి ప్రతి బిసిసోదరుడు అండగా నిలబడి రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టే విధంగా టిడిపి జనసేన పార్టీలను భారీమెజారిటీతో గెలిపించాలని అందుకు వెనుకబడిన వర్గాల నాయకులు కృషిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు యన్.సి.మాలకొండయ్య, షేక్ అబ్దుల్లా, కుక్కా తిరపతయ్య, దాసరి మల్లికార్జున, దొర తిరపతయ్య పి.నరసయ్య, వడ్లమాని నారాయణ ఆచారి, బండారు వెంకటరామయ్య, డి.తిరపతయ్య, బండారు వెంకటస్వామి, బత్తులశ్రీను,ఆదినారాయణ,పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే విద్యార్థుల ధ్యేయం

**ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డి**




ఒంగోలు, మేజర్‌న్యూస్: మారుతున్న వాతావరణ మార్పులకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్క విద్యార్థి సమాజాభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డి అన్నారు. గురువారం విశ్వ విద్యాలయ ప్రాంగణంలో ఎన్.ఎస్.ఎస్ ద్వారా నిర్వహించిన పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మొక్కల పెంపకం, పరిసరాల పరిశుభ్రత, పరిరక్షణ వంటి కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం కుమార్ దేవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అంజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ గ్రామాలు, పట్టణాలు, నగరాలు అనే తారతమ్యం లేకుండా విరివిగా మొక్కలను నాటాలని కోరారు. ఈ విధంగా చేయడం ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని అన్నారు. మరొక విశిష్ట అతిథి, ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ నివారణలో విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలలో, వ్యక్తిగత అవసరాలకు తప్పకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధం చేయాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజమోహన్ పేర్కొన్నారు.

## బౌద్ధ మహా సమ్మేళనం కరపత్రాలు ఆవిష్కరణ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఫిబ్రవరి 25, 26 తేదీల్లో విశాఖపట్నం అంబేద్కర్ భవన్‌లో 11వ బౌద్ధ మహా సమ్మేళనం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. శుక్రవారం నగరంలోని ఎంసీఐ భవన్‌లో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి, ఆంధ్రప్రదేశ్ బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు వై. హరిబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు కె.కె భోదితు తెలిపారు. 11వ బౌద్ధ మహా సమ్మేళనములో అందరూ పాల్గొని బోధిసత్వ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న ప్రభుత్వ భారత నిర్మాణానికి సహకరించాలని, అన్ని ప్రాంతాల నుండి వేలాదిగా ఈ సమ్మేళనంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్ ఈ. మహేష్, సెక్రటరీ కె.శ్రీనివాసులు, జిల్లా వైస్‌ప్రెసిడెంట్ జీ. రామాంజనేయులు, జిల్లా గౌరవాధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇ. నాగేశ్వరరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జీ. ప్రతాప్, ఎన్. మల్లికార్జున, ఎస్. మల్లికార్జున, గురవయ్య, ఎంఈవో నాగేంద్ర వదన్, పి. వెంకట్రావు, డి. ప్రకాశం, బి. రాజేష్, యు. ఆనంద్ సాయి, ఎం. వెంకటేష్, డి.శ్రీనివాస్, వి. రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న షేక్ బుజ్జి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ షేక్ ఖాదరబుజ్జి ప్రజాసమస్యలు పరిష్కరించడంలో అదేవిధంగా పంచాయతీ అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి ఉత్తమ సర్పంచ్ అవార్డు ప్రశంసాపత్రంను జిల్లాకలెక్టర్ ఏయస్ దినేష్ కుమార్



చేతులమీదుగా జిల్లాఎస్పీ మల్లికా గార్గ్, డిపిఓ నారాయణరెడ్డి అధికారుల సమక్షంలో అందుకున్నారు. శుక్రవారం ఒంగోలు పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లాలో ఉత్తమ సర్పంచులుగా ముగ్గురిని ఎంపికచేయగా ఒకరైన కోవిలంపాడు సర్పంచ్ ఖాదరబీబుజ్జి ఉత్తమ అవార్డు ప్రశంసాపత్రం అందుకున్నారు. పలువురు అధికారులు సర్పంచ్ బుజ్జిని అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుజ్జి మాట్లాడుతూ పంచాయితీ అభివృద్ధికి సహకరించిన ప్రజాప్రతినిధులు అధికారులు పంచాయితీ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు.

## ఉత్తమ సీనియర్ సహాయకులుగా కరిముల్లాకి అవార్డు ప్రదానం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రజా పరిషత్ లో సీనియర్ నాయకుల అధికారి సయ్యద్ కరిముల్లా విధులు నిర్వహిస్తున్నారు విధి నిర్వహణలో అంకిత భావం తో పనిచేస్తూ ప్రజలకు అనునిత్యం ఎల్లవేళలా సేవలు



అందిస్తూ విధి నిర్వహణలో చేస్తున్న సేవలను జిల్లాలో ఉన్నతాధికారులు, ప్రభుత్వం గుర్తించి ఉత్తమ సీనియర్ సహాయకులుగా అవార్డు సయ్యద్ కరీముల్లాకు ఒంగోలులో గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జెడ్పిసిఓ జాలిరెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఆయనకు మండల అధ్యక్షుడు వేగినాటి ఓసురా రెడ్డి, పలువురు నాయకులు, అధికారులు అభినందనలు తెలియజేశారు.

## అంబేద్కర్ రాజ్యాంగం అజేయం

**- దళిత నేత నీలం నాగేంద్ర -**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంబేద్కర్ రాజ్యాంగం వల్లే భారతదేశంలోని సమస్త జాతులు, తెగలు, కులాలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నాయని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, శుక్రవారం ఒంగోలు నీలంపాలెంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద, 73వ భారత రాజ్యాంగ అమలు దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగేంద్ర మాట్లాడుతూ, అంబేద్కర్ రాజ్యాంగం అజేయమన్నారు. వేల సంవత్సరాలు మనిషిని మనిషిగా గౌరవించని మనుధర్మ శాస్త్రాన్ని కూకటి వేళ్లతో సహా పెకిలించి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించాడన్నారు. అగ్రకుల పాలకులు అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రచారం చేయలేదన్నారు. విభజించి పాలించే అగ్రకుల పాలకులకు భారత రాజ్యాంగాన్ని మార్చాలనే దుర్బుద్ధి పుట్టిందని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఈ దేశంలోని దళిత బహుజనులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సొసైటీ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, దేవరపల్లి రమణయ్య, స్థానిక యువత పాల్గొన్నారు.

## ఎంఎంఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం : లెక్చరర్ రాజ్ కిరణ్

**దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు న్యూట్రీషన్ ఫుడ్, నిత్యావసరాలు పంపిణీ**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ ఆధ్వర్యంలో ఒంగోలులో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు న్యూట్రీషన్ ఫుడ్, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. శుక్రవారం ఒంగోలులోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి లెక్చరర్ కె. రాజ్ కిరణ్, కారంశెట్టి వెంకటేశ్వరరావు(శ్రీను)లు ముఖ్య అతిథులుగా హాజరైన చిన్నారులకు నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు ఎంఎంఆర్ ఫౌండేషన్ సేవలను అభినందించారు.

ఈ సందర్భంగా మక్కెన థామస్ మాట్లాడుతూ నా మాతృమూర్తి అయిన మక్కెన మరియ రోజి వర్ధంతి సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఆర్‌జీ కేర్ కో ఆర్డినేటర్ జయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## నిరంతర కళాసేవకులు కె.బాలకోటయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మద్దిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్వైజర్‌గా పని చేస్తున్న కోవెలకుంట్ల బాలకోటయ్య సేవలకు గుర్తింపుగా శుక్రవారం ఉదయం ప్రకాశం



జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు తో గౌరవించారు. ఈ సందర్భంగా నిరంతరం వృత్తిని గౌరవిస్తూ మరోపక్క ప్రవృత్తి పరంగా నిత్యం కళాసేవా, సాహిత్య సేవ చేస్తున్న బాలకోటయ్యను కళామిత్ర మండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, సింహాద్రి జ్యోతిర్మయి,శ్రీ కృష్ణ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిడసల మల్లిఖార్జునరావు, లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, యు.వి. రత్నం, డ్యాన్స్ అకాడమీ అధ్యక్షుడు చందు, యన్‌టిఆర్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు సూదనగుంట వెంకటేశ్వర్లు తదితరులు అభినందనలుదించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పామూరు, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడిఈ టి.శ్రీకాంత్, ఏఈ షేక్ జిలాని జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లతీఫ్, రసూల్, కాలేషా మస్తాన్, వెంకటేశ్వరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## శివుడి అనుగ్రహం అపారం

**శ్రీశైలంలో శివ తత్వంపై పొన్నూరు వేంకట శ్రీనివాసులు ప్రవచనం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శివుడి తత్వం తెలుసుకోవడం కష్టమని కానీ ఆయన అనుగ్రహం పొందటం చాలా తేలికని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసములు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. శ్రీశైలం పుణ్యక్షేత్రంలో శ్రీశైల దేవస్థానం నిర్వహించే ధర్మనిధి కార్యక్రమంలో భాగంగా పుష్యమాసం పౌర్ణమి సందర్భంగా ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్య కళ్యాణ వేదికపై ఆయన శివతత్వంపై ప్రసంగించారు. శివుడు లింగ రూపంలో అవతరించడం, శిరస్సుపై గంగను ధరించడం, స్మశానములో నివసించడం, గరళాన్ని మింగటం, పాములను ధరించడం, భక్త మార్కండేయుడుని మృత్యువు నుంచి కాపాడటం, అర్ధనారీశ్వర తత్వంలోని అంతర్యాలను ఆయన ప్రవచనం ద్వారా వివరించారు. విభూతి ధారణ, శివుడికి చేసే అభిషేకం, నిత్య శివనామస్మరణ ఐశ్వర్యాన్ని, ఆయుష్షుని, ఆరోగ్యాన్ని, మోక్షాన్ని ప్రసాదిస్తాయని అన్నారు. అనంతరం శ్రీశైలం ప్రభ ఆధ్యాత్మిక మాసపత్రిక సబ్ ఎడిటర్ గణేష్ ఉపన్యాసకుడు పొన్నూరు వేంకట శ్రీనివాసులు స్వామివారి శేష వస్త్రంతో, ప్రశంసాపత్రంతో సత్కరించారు.

## ఎన్‌జిఓ సంఘ భవన్‌లో గణతంత్ర వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం, పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎన్జీవో సంఘ భవనము నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా ఏపీ ఎన్జీవో సంఘ అధ్యక్షులు కామ్రేడ్ కూచిపూడి శరత్ బాబు విచ్చేసి ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రకాశం జిల్లాలో పనిచేయుచున్న ఉద్యోగులందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ సంఘ కార్యదర్శి కామ్రేడ్ మగ్దుం షరీఫ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎన్జీవో సంఘ కార్యనిర్వహక కార్యదర్శి బి.ఏడుకొండలు, ఉపాధ్యక్షులు కామ్రేడ్ కిషోర్, ప్రసన్న, నాగరాజు, వాళ్ల సునీల్ నాగరాజు రవితేజ, పి.సునీల్, వీరయ్య రవితేజ, మహిళా నాయకులు రత్న రాణి, కిరణ్మయి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ లైబ్రేరియన్‌గా ధనమ్మకు ప్రశంస పత్రం



వేటపాలెం, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రకాశం జిల్లా ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా చీరాల శాఖ గ్రంధాలయం గ్రంథ పాలకురాలు డి.ధనమ్మ ఉత్తమ లైబ్రేరియన్‌గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్బంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజగుర్ల వెంకట సుశీల సెక్రటరీ కాసు ఆదిలక్ష్మి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## బిఆర్‌కె హైస్కూల్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేట బీఆర్కే హైస్కూల్ నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ బక్కా రాధాకృష్ణారెడ్డి, అకడమిక్ అడ్వైజర్ జంపాల గంగాధరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్కూల్ విద్యార్థులచే దేశ నాయకుల వేషధారణతో మువ్వన్నెల జాతీయ జెండా పట్టి స్కూలు ప్రాంగణము నుండి చీరాల పేరాల పట్టణం నందు నగర వీధులలో భారీ ర్యాలీగా కలియ తిరిగారు. తదుపరి పాఠశాల ఆవరణలో జాతీయ పతకావిష్కరణ, మిన్నంటే నినాదాలు, దేశభక్తి గీతాలు విద్యార్థులు ఆలపించారు. ఈ కార్యక్రమంలో గంగాధర రావు, రాధాకృష్ణ రెడ్డి గణతంత్ర వేడుకల గురించి మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి పొంపొడించే విధంగా దేశ నాయకుల అవిశ్రాంత కృషి మనం పొందిన స్వతంత్రం అని, దానికి లిఖిత పూర్వకంగా వ్రాసుకున్న భారత రాజ్యాంగం అమలు జరుపుకున్న రోజే ఈ గణతంత్ర దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి పాలనతోనే బిసిల అభివృద్ధి సాధ్యం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మద్దిపాడులో శుక్రవారం జరిగిన జయహో బిసి సభ మండల పరిధిలోని అన్ని గ్రామాల బిసి నాయకుల ఆధ్వర్యంలో, మండల తెలుగుదేశం పార్టీ నాయకుల, మండల జనసేన పార్టీ నాయకుల ఆదరాభిమానాలతో, అంగరంగ వైభవంగా, బీసీ జయహొని నాదాలతో మద్దిపాడు మండలం దద్దరిల్లే విధంగా, ఈ నినాదాలు వైయస్సార్‌సిపి నాయకుల గుండెలు అదిరేలాగా, జయహొ నినాదాలు సమిష్టిగా చేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు మాట్లాడుతూ ఆనాడు బీసీలకు రాజకీయపరంగా, అభివృద్ధి పరంగా, ఉన్నత స్థానం కల్పించింది ఆనాటి దివంగత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు, ఈనాడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈనాటి ఈ వైయస్సార్ సిపి ప్రభుత్వం, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీలకు అన్యాయం చేసి, బీసీ కార్పొరేషన్ చైర్మన్ పదవులు కలలో సృష్టించాడే గాని, వారికి కుర్చీ లేదు, కార్యాలయం లేదు, లేవు, ఇదేనా ఆయన బీసీలకు వేసిన పెద్ద పేట, సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, పనులలో పర్సంటేజీ అనేక రకాలుగా నియోజకవర్గంలోని అనేక వనరులను దోచుకొని వెళ్లిపోయాడు, మరలా మిగిలింది దోచుకోవటానికి మరొక కొత్త ఆయన వచ్చాడు. ఇదేనా పేద ప్రజలకు, బిసిలకు వీళ్ళు చేసే ఘనకార్యం అని వైయస్సార్సీపి ప్రభుత్వంపై నిప్పులు చెలరేగారు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రాన్ని, జిల్లాలను, మండలాలను, గ్రామాలను, దోచుకున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు, వైయస్సార్సీపి పార్టీలో వచ్చిన నాయకులు ముందు గ్రామాలలో నడిచి వస్తారు తరువాత దోచుకున్న సొమ్ముతో విలువైన కార్లలో వెళతారు, బీసీలకు పెద్దపీట వేశానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాయ మాటలు చెప్పగా, బీసీ ప్రజలు ఆయన బురిడీ మాటలు తెలుసుకున్నారు. రేపు జరగబోయే ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, కలయిక నాయకులను ప్రజలు ఆదరించి పార్టీలు అధిష్టానం నిలబెట్టిన వ్యక్తిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంటు ఈ దేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, సంతనూతలపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు పార్టీ ఇన్చార్జి బి.ఎన్ విజయ్ కుమార్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అడక స్వాములుగారు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, ఇనమనమెల్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు దొప్ప శేషయ్య, మందలపు శ్రీనివాసరావు, దొప్పా వెంకటసుబ్బయ్య, జోసఫ్, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామలింగం, మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు ప్రభాకర్ రావు, మద్దిపాడు గ్రామ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, దొడ్డవరప్పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు ముల్లూరి మురళి, మద్దిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రఘు బాబు, మద్దిపాడు తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ నాయకులు అనిల్, నాగరాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, మండలంలోని అన్న గ్రామాల బిసి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కోడిగుడ్లపాడులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పామూరు, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామంలో తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచి దారపనేని కొండబాబు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

## బండ్ల బాపయ్యకు బెస్ట్ ఏఎన్‌ఓ అవార్డు ప్రదానం



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక బండ్ల బాబయ్య హిందూ జూనియర్ కాలేజీ నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్ సి సి లెఫ్టినెంట్ బి.బాపయ్య శెట్టికి 23 ఏ ఆంధ్రా బెటాలియన్ చీరాల ఎన్‌సిసి వారి ద్వారా 2023-24 సంవత్సరానికి గాను సీనియర్ యందు బెస్ట్ ఏఎన్ఓ అవార్డు అందుకోవడం జరిగినది. కాలేజీ యాజమాన్యం వారు బాపయ్య శెట్టిని ఈ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కళాశాల ప్రెసిడెంట్ రిటైడ్ లెఫ్ట్ నెంట్ కల్నాల్ బండ్ల అంకయ్య శెట్టి అవార్డు ప్రదానం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.బాల సుబ్రహ్మణ్యం, కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఎన్‌సిసి విద్యార్థులు, స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి జెండా ఎగరవేసి గౌరవ వందనం స్వీకరిం చారు. అనంతరం మాట్లాడుతూ మనకు పూర్తి స్వాతంత్రం వచ్చిన రోజు జనవరి 26 గణతంత్ర దినోత్సవం దేశంలో అన్ని ఆఫీసుల్లో అధికారికంగా జెండాలు ఎగరవేసి గౌరవ వందనం పొందుతారని అన్నారు. అలాగే భారత రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ రాజ్యాంగాన్ని మన దేశానికి అందించి భారతదేశం ఘనత ప్రపం చానికి పరిచయం చేయడం జరిగింది అన్నారు ఎంఈఓ ఆఫీస్‌లో గుర్రం పెద్దిరాజు జండా వందనం స్వీకరించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండాలు ఎగరవేయడం జరిగింది. కస్తూర్బా గాంధీ పాఠశాలలో తాసిల్దార్ కార్యాలయంలో పిడిసిసి బ్యాంక్ కార్యాలయంలో జండా వందన కార్యక్రమం జరిగింది. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, సర్పంచ్ కత్తి రాజారావు, పంచాయ తీరాజ్ ఏఈ దాసరి చెన్నకేశవులు, ఎంపీడీవో లలిత ఏపీవో, అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా తహసీల్దార్ అశోక వర్ధన్ మాట్లాడుతూ జాతీయ నాయకుల ఆకుంటిత దీక్ష, త్యాగ ఫలంగా లభిం చిన స్వాత్రంత్ర భారతానికి అమూల్య రత్నహారంగా ఏర్పారుచుకున్న భారత రాజ్యాంగం అమలు జరుపుకొన్నరోజు ఈ గణతంత్ర దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్యం, సీనియర్ అసిస్టెంట్ రమణ, విఆర్ఓలు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఇంట్రీగెటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం జరుగునని నేడు శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు ప్రతి బూత్ నుండి మహిళ కార్యకర్తను తప్పకుండా తీసుకురావాలని మండల పార్టీ అధ్యక్షులు స్థానికమ్మ తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు.